Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
All Function Catering (Veg) Order Taken
Ph: 8985488221, 9494322601
పెద్దగదిలి, సింహగిరి కాలనీ, విశాఖపట్నం
ప్రొప్రైటర్
సంతోష్‌కుమార్ గారు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 159 విశాఖపట్నం, 03 ఏప్రిల్ 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర



ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత, సీఎం జగన్‌మోహన్ రెడ్డి బస్సుయాత్ర ఆరో రోజుకు చేరుకుంది. అన్నమయ్య జిల్లా గొల్లపల్లి దగ్గర యాత్ర కొనసాగింది. మదనపల్లె చేరుకుంది. టిప్పు సుల్తాన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. సభ అనంతరం నిమ్మనపల్లి క్రాస్, బోయకొండ క్రాస్, చౌడేపల్లి, సోమల మీదుగా అమ్మగారిపల్లె శివారుకు చేరుకుంది బస్సు యాత్ర. రాత్రి అక్కడే బస చేసారు సీఎం వైఎస్ జగన్.

వైసీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. సత్యసాయి జిల్లా చీకటిముని పల్లె స్టే పాయింట్ దగ్గర ఏపీ సీఎం జగన్ సమక్షంలో పలువురు నేతలు పార్టీ కండువా కప్పుకున్నారు. బీజేపీ సీనియర్ నేత, రాజంపేట జిల్లా మాజీ అధ్యక్షుడు, అప్నా స్టేట్ అధ్యక్షుడు ఏవీ సుబ్బారెడ్డి వైసీపీలో చేరారు.

## గత ప్రభుత్వ హయాంలో 200 పెన్షన్‌ను 2వేలకు పెంచాం : శ్రీ భరత్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అబద్ధాలు చెప్పడం జగన్ మోహన్ రెడ్డికి కొత్త ఏమి కాదు అని విశాఖపట్నం ఉమ్మడి అభ్యర్థి ఎం. శ్రీ భరత్ అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 200 రూపాయలు ఉన్న పింఛను తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత 2000 పెంచడం జరిగిందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు మూడు వేల రూపాయలుకి పెంచుతానని చెప్పి ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి ఎన్నికల సంవత్సరంలో పెంచిందని అన్నారు వాలంటీర్లు లేక పోతే పింఛన్లు ఇవ్వలేని అసమర్ధత ప్రభు త్వమా మీది అని ప్రశ్నించారు వాలంటీర్లు లేక పోతే అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,50,000 మంది అధికారులు ఉన్నారని ప్రతి సచివాలయంలో పదిమంది ఉద్యోగులు ఉండి కూడా పింఛన్లు ఇవ్వలేదంటే ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోవడమే



కారణం అని చెప్పారు అబద్ధాలు ఆడటం జగన్ మోహన్ రెడ్డికి కొత్త ఏమి కాదని ఎద్దేవ చేశారు పింఛన్లను నేరుగా ఇవ్వాలనుకుంటే ఆన్లైన్ విధానంలో కూడా పంపిణీ చేయొచ్చని అన్నారు. కొంతమంది వాలంటీర్లు వైసీపీకి ఏజెం ట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వాలంటీర్లుగా పని చేసిన అనుభవం ఉందని వాలంటీర్‌కి రాజీనామా చేసి వైసీపీలో చేరి ఆ పార్టీకి సేవ చేస్తామంటే సహించేదిలేదని హెచ్చరించారు. గత సంవత్సరం ఇదే తేదీన పింఛన్లు పంపిణీ చేసి ఈ సంవత్సరం పంపిణీ చేయకపోవడానికి సహేతు కమైన కారణం అంటూ ఏమీ లేదని అన్నారు కొంతమంది వాలంటీర్లు ఇప్పటికీ కూడా వారి దగ్గర ఉన్న ప్రభుత్వ పరికరాలు స్వాధీనం చేయ లేదని అన్నారు జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇప్ప టికైనా పింఛన్లు పంపిణీ చేయాలని అన్నారు ప్రభుత్వం దగ్గర సొమ్ములు లేవని ఇప్పటివరకు ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేదని అన్నారు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఉన్న 13వేల కోట్ల రూపాయలు వారి అనుయాయులు గుత్తేదారుల బిల్లు లు ఇవ్వడానికే సరిపోయిందని వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే పేదవారికి పింఛన్లు జగన్ రెడ్డి ఇవ్వలేదని అన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పుని తెలుగుదేశం పార్టీపై నెట్టుతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అప్పు

(మిగతా 2లో)

## అన్నగా కాకపోయినా, సీఎంగానైనా జవాబు చెప్పాలి: సునీత

**అమరావతి:** ఎవరినైనా ఒకసారి మోసం చేయవచ్చని, పదేపదే చేయలేరనే విషయాన్ని గ్రహించాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి అన్నారు. వైఎస్ షర్మిల, తాను ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య జరిగాక తనతో



తోలుబొమ్మలాట ఆడుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మిమ్మల్ని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేయాల్సి వచ్చిందన్నారు. తప్పును గ్రహించానని, దాన్ని సరిదిద్దుకునే సమయం వచ్చిందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ప్రజలంతా గ్రహిస్తున్నారని వాస్తవాలేంటో వారికి తెలుసన్నారు. హైదరాబాద్, కడపలో తాను అడిగిన ప్రశ్నలకు అన్నగా కాకపోయినా

(మిగతా 2లో)

## తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి

**అమరావతి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు జవహర్ రెడ్డితో చంద్రబాబు నాయుడు మంగళవారం ఫోనులో మాట్లాడారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలూ



పెట్టలేదన్న విషయాన్ని సీఎస్‌తో చంద్రబాబు ప్రస్తావించారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని కోరారు. ఎండల సమయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని వివరించారు.

(మిగతా 2లో)

## కడప నుంచి షర్మిల. ఏపీలో కాంగ్రెస్ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు వీరే



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

**లోక్‌సభ అభ్యర్థులు వీరే**

కడప- వైఎస్ షర్మిల, కాకినాడ - పల్లం రాజు, బాపట్ల - జేడీ శీలం, రాజమహేంద్రవరం - గిడుగు రుద్రరాజు, కర్నూలు - రామ్ పుల్లయ్య యాదవ్.

**అసెంబ్లీ అభ్యర్థులు వీళ్లే**

ఇచ్ఛాపురం- ఎం.చక్రవర్తి రెడ్డి, పలాస- మజ్జి త్రినాథ్‌బాబు, పాతపట్నం- కొప్పురోతు వెంకటరావు, శ్రీకాకుళం- పైడి నాగభూషణ్‌రావు, ఆమదాలవలస - సన్నపాల అన్నాజీరావు, ఎచ్చెర్ల - కరిమజ్జి మల్లేశ్వరరావు, నరసన్నపేట - మంత్రి నరసింహమూర్తి, రాజాం (ఎస్సీ) - కంబాల రాజవర్ధన్, పాలకొండ (ఎస్టీ)- సరవ చంటిబాబు, పార్వతీపురం (ఎస్సీ)- బత్తిన మోహనరావు, సాలూరు (ఎస్టీ)- మువ్వల పుష్పారావు,

(మిగతా 2లో)

## పేదవాడి గుండెచప్పుడు జగన్‌కి మాత్రమే తెలుసు - వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కోట్లాది ప్రజల గుండెచప్పుడు జగనన్నను ఎదుర్కోలేక చంద్రబాబు అవ్వ తాతల పెన్షన్ ఇచ్చే వాలంటరీ వ్యవస్థపై కుటిల రాజకీయాలు చేసి అడ్డు పడిన దుర్మార్గుడని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసిలిమెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్, ఇతర వైసిపి నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిపై విరుచుకు పడ్డారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల కష్టాన్ని తెలుసుకుని ఇచ్చిన హామీలకు మించి అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు లక్షల 50 వేల మంది వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల ముంగిట ప్రభుత్వాన్ని ఉంచారని అన్నారు. కాలు కూడా మోపని అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే ఒకటో తారీఖున వాలంటరీలతో పెన్షన్ అందించే ఘనత జగనన్నది అన్నారు. నోటికాడ కూడి లాక్కునే చంద్రబాబు షాడో నిమ్మగడ్డతో ఎలక్షన్ కమిషన్ ద్వారా కేసులు వేయించి పెన్షన్ లో రాకుండా 68 లక్షల వృద్ధుల ఉసురు పోసుకున్నాడని మండిపడ్డారు. పేదలంటే ఎందుకింత కక్ష చంద్రబాబు అంటూ ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలతో నాయకత్వం కలిగి ప్రజల గుండెచప్పుడు తెలిసిన జగనన్నని చూసి నేర్చుకోవలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ మూడు నెలలు మాత్రమే అవ్వ తాతల పెన్షన్కు అడ్డుకట్ట వేయగలవని, వచ్చే మళ్లీ వైసిపి ప్రభుత్వం అక్క చెల్లెమ్మలకు అవ్వ తాతలకు అండగా ఉంటాదని గణేష్ కుమార్ తెలిపారు. కొండా రాజీవ్ మాట్లాడుతూ 2024లో మళ్లీ దక్షిణ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కానున్న వాసుపల్లి గణేష్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు కుటిల రాజకీయాలపై మాట్లాడుతూ ఒకే ఒక్కడు జగన్మోహన్ రెడ్డిని ఎదురుకోలేక కూటమితో కక్ష సాధింపులుకు త్వరలో అవ్వా తాతలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పెన్షన్ తీసుకోవాలంటే ఒకప్పుడు పరిస్థితి దారుణంగా ఉండేది అన్నారు. కానీ సూర్యుడు ఉదయించక ముందే వారి ఇంటికి తీసుకువెళ్లి రూ. 3000 అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు. పైసా కూడా అవినీతి లేకుండా ఐదేళ్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా వైసిపి ప్రభుత్వం మాత్రమే అందించిందని గుర్తు చేశారు. చేతకాని దద్దమ్మలు నొరెత్తలేని చవటలు అవ్వ తాతలపై కూడా ఎలక్షన్ రూలు వర్తించేలా శిఖండిలా ఆట నిమ్మగడ్డ రమేష్ తో ఫిర్యాదులు చేసి అడ్డుకట్ట వేశారన్నారు. చంద్రబాబు, పవన్‌లు అధికార దాహంతో నోటి కాడ కూడు లాక్కుంటున్నారని మండపడ్డారు. ఈ దిక్కుమాలిన పనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మే 13న ఎన్నికల్లో అవ్వ తాతలు కొట్టిన దెబ్బకి కూటమి తుడిచి పెట్టుకు పోతుందని కొండరాజీవ్ జోస్యం చెప్పారు.

(మిగతా 2లో)

## ఏపీలో ఆరుగురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ఎన్నికల సంఘం

ఏపీలో మరి కొన్ని వారాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్ అధికారులను, ముగ్గురు ఐఏఎస్ అధికారులను నేడు బదిలీ చేస్తూ, ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా,

(మిగతా 2లో)

## విశాఖపట్నంలో భారీగా నగదు స్వాధీనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో భారీగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నంలోని ద్వారకానగర్ వద్ద కోటి రూపాయలు నగదును స్కూటీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులు స్కూటీలో నగదు తరలిస్తున్నరన్న పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఆధారాలు లేకపోవడంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నగదు సీజ్ చేసి ద్వారకనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

## దండకారణ్యంలో భీకర ఎన్‌కౌంటర్

### 8 మంది మావోయిస్టుల మృతి



**రాయ్‌పుర్:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భీకర ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపుర్ జిల్లాలోని దండకారణ్యంలో భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య మంగళవారం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది మావోయిస్టులను మట్టుబెట్టినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి.

బీజాపూర్ జిల్లాలోని లెంద్రా గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం రావడంతో యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టారు. డీఆర్‌జీ, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, కోబ్రా కమాండ్ యూనిట్ బలగాలు ఇందులో పాల్గొన్నాయి. అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది గాలింపు చేపట్టగా మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి.

కాల్పులు ముగిసిన అనంతరం ఘటనా స్థలంలో ఎనిమిది మృతదేహాలను భద్రతా సిబ్బంది గుర్తించారు. లైట్ మెషిన్ గన్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

సాధారణంగా ఏటా మార్చి-జూన్ మధ్య మావోయిస్టులు ఈ ప్రాంతంలో వ్యూహాత్మక ఎదురు దాడి శిక్షణ కార్యకలలాపాలు నిర్వహిస్తుంటారు. ఆ సమయంలోనే బస్తర్ ప్రాంతం లో భద్రతా బలగాలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతాయని పోలీసులు వెల్లడించారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలు

(మిగతా 2లో)

విలేఖరులు కావలెను
విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా ప్రచురితమవుతున్న ఒక తెలుగు దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై
విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని పట్టణములలోను కష్టపడి, సొంతంగా వార్తలు, విశ్లేషణలు, వ్రాయగలిగిన వారు
మీ బయోడేటాను
7013785256కు పంపగలరు.

## 'భీమిలిలో అవంతి గెలుపు అభివృద్ధికి మలుపు'

అంటూ 16వ రోజు ఇల్లాపు ఎన్నికల ప్రచారం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెంట ఎలక్షన్ ప్రచారంలో నడిచారు ఇల్లాపు వెంకట్ జగన్. భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపుకోసం విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ 2వ వార్డు ఎన్నికలు ప్రచారంలో భాగంగా 16వ రోజు కూడా ఇంటింటా తిరిగి మహిళలకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ 5ఏళ్ళలో కులం, మతం, ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా, పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు అవుతాయని జగన్ పాలన గురించి వివరించి ఆయన మళ్ళీ వస్తేనే ఇకపై మరిన్ని మంచి సేవలు, సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ప్రజలకు తెలిపారు. ఆయన వలనే పేదలకు బుడుగు బలహీనుల వర్గాల వారి మరింత న్యాయం జరుగుతుందని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్ఏగా అవంతిని గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.

## క్షేత్ర స్థాయిలో ప్రజలు ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలి

పార్వతీపురం/కురుపాం, (విశాఖ సమాచారమ్): క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలు సత్వరమే గుర్తించడంలో ఆశా కార్యకర్తలే కీలకమని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన మొండెంఖల్లు, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన ఆశాడే కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి,పలు సూచనలు చేసారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి సమాచారాన్ని చేరవేయడంలో ఆశా కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ గుర్తించిన ఆరోగ్య సమస్యలకి అనుగుణంగా ఆ పరిధిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే తగు కార్యాచరణ చేపట్టాలన్నారు. తద్వారా వ్యాధి తీవ్రత కాకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు.ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నత స్థాయి సిబ్బందికి తెలియజేసి వారి ఆరోగ్య పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. పిఎంఎస్ఎంఏ కార్యక్రమంలో గర్భిణీలకు పూర్తిస్థాయి ఆరోగ్య తనిఖీలు జరగాలన్నారు. రక్తహీనత నివారణపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఎండ తీవ్రతకు గర్భిణీలను డ్రైడే కార్యక్రమాలు పక్కగా చేపట్టి ప్రజలు పాటించేలా చైతన్యపర్చాలని, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంపొందించాలన్నారు.జ్వర నిర్ధారణ పరీక్షలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు



ఆరోగ్య సర్వే లు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. అనంతరం పిహెచ్సిలో ప్రసవించి అక్కడ వార్డులో ఉన్న బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, వైద్యాధికారులు డాక్టర్ అభినవ్ కుమార్, డాక్టర్ అమరసింహ్ రెడ్డి, సూపర్ వైజర్స్ విజయలక్ష్మి, శ్రీహరి, రాజులమ్మ, ఎంటీస్ అప్పలనాయుడు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

### రాష్ట్రంలో తొలిసారి హెూమ్ ఓటింగ్

రాష్ట్రంలో తొలిసారిగా ఇంటి వద్ద నుంచే ఓటింగ్ హక్కును కల్పిస్తున్నారు. హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ వినియోగంపైన తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ఎన్నికల్లో 85 ఏళ్ల దాటిన వృద్ధులు, 40 శాతానికిపైగా అంగవైకల్యం ఉన్నవారు పోలింగ్ స్టేషన్‌కు వచ్చిగానీ, ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు.

| | |
|---|---|
| బుధవారం 03-04-2024 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| ఉత్తరాయణం, శిశిర ఋతువు | |
| ఫాల్గుణమాసం | |
| తిథి | : బ. నవమి ప. 01.49 |
| నక్షత్రం | : ఉత్తరాషాఢ సా. 05.42 |
| వర్జ్యం | : రా. 09.30 ల 11.01 |

పంచాంగం

## ఎన్.విజయ మోహన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వకళాపరిషత్ వ్యాయామ విభాగాధిపతి ఎన్.విజయ మోహన్‌కు జన్మదినోత్సవం సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు ప్రొఫెసర్ పల్లవి, ఐఐపీఈ స్పోర్ట్స్ ఆఫీసర్ జి.వెంకటేష్, సమత కళాశాల పీడీ జి.రామకృష్ణ, అనిట్స్ పీడీ వేణుగోపాల్, కృష్ణా కళాశాల పీడీ, బుల్లయ్య కళాశాల పీడీలు, సెయింట్ జోసఫ్ కళాశాల పీడీ, ఉమెన్స్ కళాశాల పీడీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్కోడా నుండి కాంపాక్ట్ ఎస్‌యువి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తన సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యువి యొక్క ప్రకటనతో కొత్త యుగానికి సరికొత్తగా నాంది పలికింది స్కోడా ఆటో ఇండియా. యూజర్ ఎంగేజ్ మెంట్ మరియు కస్టమర్ ప్రమేయం, డిజిటలైజేషన్‌తో కొత్త యుగంలోకి అడుగు ముందుకు వేస్తూ, కంపెనీ 360-డిగ్రీల డిజిటల్ కార్యకలాపాలను ప్రారంభించింది. దీనిద్వారా అత్యద్భుతమైన అమ్మకాలను సాధించి కస్టమర్‌లు మరియు అభిమానులకు మరింతగా దగ్గరైంది.

ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ డిజిటల్ ల్యాండ్ స్కేప్ లో ఎప్పటికప్పుడు సరికొత్త మార్పులు వస్తున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు అనుసంధానిస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవల్ని అందించేందుకు కొత్త మార్గాలను రూపొందించడం ఇప్పుడు చాలా అత్యవసరం. మా డిజిటల్ వ్యూహాలు మా ఉత్పత్తులు మరియు సేవలు మా కస్టమర్‌లు మరియు అభిమానులకు వారి ఎంపికకు తగిన భాషలో చేరేలా ఉండేలా రూపొందించబడ్డాయి. త్వరలో ప్రారంభించబోయే మా సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యువి కోసం 'నేమ్ యువర్ స్కోడా'' ప్రచారానికి ఇప్పటి వరకు 1,50,000 ఎంట్రీలు వచ్చాయి. భారతదేశంలో మేము 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవలే మొట్టమొదటి పూర్తి డిజిటల్ 24-గంటల విక్రయం ఫలితంగా ఒకే రోజులో 709 స్కోడా కార్లు బుక్ చేయబడ్డాయి. అంతేకాకుండా, మేము స్కోడా గేర్‌హెడ్స్ కమ్యూనిటీ యొక్క రోల్ అవుట్‌తో మా స్కోడావర్స్ ఇండియా NFT అవకాశాలనను మరింత మెరుగుపరిచాము. ఈ విస్తారమైన మరియు వైవిధ్యమైన మార్కెట్‌లో వినియోగదారుల అవసరాలు మరియు ఆకాంక్షలను తీర్చడానికి మరింత మంది కస్టమర్‌లను చేరుకోవడానికి మేము వీటితో నిరంతరం అనుగుణంగా మరియు అభివృద్ధి చెందుతున్నాము అని అన్నారు ఆయన.

**మీ స్కోడాకు పేరు పెట్టండి**

ఇది 2025లో రోడ్లపైకి రానున్న స్కోడా ఆటో ఇండియా యొక్క కాంపాక్ట్ ఎస్‌యువి. ఈ కారుకు పేరును ఎంపిక చేయడం అనే ప్రక్రియ ద్వారా వినియోగదారులు, కస్టమర్‌లు మరియు అభిమానులను ఇందులో ఇన్వ్ వాల్వ్ అయ్యేలా చేశాము అన్నారు. ఈ ప్రచారానికి ఎంతో ఆదరణ లభించింది.

# జగనన్న, జోగన్నలకే మా మద్దతు

పార్వతీపురం పురపాలక సంఘంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన ఎమ్మెల్యే అలజంగి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అవ్వ తాతలకు ఇంటింటికి వచ్చి ఇచ్చే పించనులను అడ్డుకున్న చంద్రబాబు నాయుడు కావాలో లేదా సూర్యుడు పొద్దు పొడవక ముందే వాలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు అందించే మన జగనన్న ప్రభుత్వం కావాలో ప్రజలంతా ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించి నిర్ణయించు కోవాలని, అర్హతని ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న మన వైసీపీ ప్రభుత్వం కావాలో లేక జన్మభూమి కమిటీల ద్వారా వారికి నచ్చిన వారికి పథకాలు పంచుకొని టిడిపి కావాలో ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాలని కోరుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరికీ జరిగిన మేలును గుర్తుచేస్తూ ఒకవేళ ఈ ప్రభుత్వాన్ని కాదని ప్రతిపక్ష పార్టీని గెలిపిస్తే ప్రజలు గతంలో ఎదుర్కొన్న సమస్యలతో పాటు భవిష్యత్తులో మరెన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వైసిపి ప్రభుత్వం మళ్లీ వచ్చి తీరాలి అన్న అంశాన్ని వారికి కూలంకుషంగా వివరిస్తూ 2024 సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాలని అందుకు మీరందరూ కంకణ బంధువుల ముందుకు వచ్చి మీరే స్టార్ క్యాంపైనర్లుగా మారి జగనన్నకు అండగా నిలవాలని గడప గడపన వాటర్ మహాసీయులను కోరుతూ నేడు స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘం మూడు మరియు నాలుగో వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టడం జరిగినది. ప్రచారములో భాగంగా ఎమ్మెల్యే వెళ్లిన ప్రతి గడపను కూడా ఆడపడుచులు, అక్క చెల్లెల్లు అందరూ కుంకుమ హారతి పళ్లెం పట్టి మనసారా దీవిస్తూ మళ్లీ మీరే వస్తారని మీ పాలనే మాకు కావాలని కోరుకుంటూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ద్వారా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మనసారా దీవించి ఆశీర్వదించి వారి మద్దతును తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే వెంట కదలి వచ్చి ఒక పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం. మళ్లీ మన పార్వతీపురం నియోజకవర్గంతో పాటు మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన ప్రజల భవిష్యత్ బాగుండాలన్న, ఆడపడుచులు మరింత సంతోషంగా ఆనందంగా ఆత్మగౌరవంతో ముందుకు సాగాలన్నా అవ్వాతాతలకు కొండంత భరోసాను అందిస్తున్న మన ప్రభుత్వం జగనన్న సారథ్యంలో మళ్లీ రావాలని అందుకు మీ అందరూ కూడా సహకరించాలని ఎమ్మెల్యే పదే పదే ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఓటర్ల అందరిని అభ్యర్థించి తనను మళ్లీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యంత భారీ విజయాన్ని అందజేసి మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మరీమరీ కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు రాష్ట్ర ట్రైకో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వర రావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు కోరాడ శ్రీనివాసరావు (నాని) సువ్వాడ లావణ్య, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు రణభేరి చిన్నం నాయుడు, మజ్జి శశికర్, ఎడ్ల త్రినాధ, బొచ్చ ఆనంద్, చీకటి అనురాధ, స్టేట్ డైరెక్టర్ మజ్జి నాగమణి, చెవిటి వెంకట రమణ, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, సీనియర్ నాయకులు రెడ్డి రవి కుమార్, ఎస్ ప్రకాష్, సచివాలయం కన్వీనర్లు కోరాడ చిట్టి, ఎస్ చంద్ర, బి భాస్కరరావు, సామల లలిత కుమారి, అల్లి విజయలక్ష్మి, గండి భాగ్య లక్ష్మి, గోళ్ళు పద్మజ, మరడాన తవిటి నాయుడు, చందాన ఆనంద్, బొంగు సురేష్, సువ్వాడ శ్రీనివాసరావు, టెంపుల్ చైర్మన్ పాలవలస శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## గత ప్రభుత్వ హయాంలో 200 పెన్షన్‌ను 2వేలకు పెంచాం : శ్రీ భరత్

కూడా తేలేని పరిస్థితిలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి అబద్ధప్రచారాలు చేసి అధికారం హస్తగతం చేసుకుందామని ప్రయత్నం చేస్తుందని అన్నారు.

## అన్నగా కాకపోయినా.. సీఎంగానైనా జవాబు చెప్పాలి: సునీత

సీఎంగానైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు సునీత మరికొన్ని ప్రశ్నలు సంధించారు. ఎమోషన్ మాటలతో ప్రతిసారీ అందర్నీ మోసం చేయలేరన్నారు.

**అవినాష్‌ను ఎందుకు కాపాడుతున్నారు?**

"వివేకాను చంపిందెవరో దేవుడు, కడప జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఆ జిల్లా ప్రజలంటే అందులో మీరు కూడా ఒకరు కదా! అలాంటప్పుడు హత్య ఎవరు చేశారో? ఎవరు చేయించారో మీకూ తెలిసినట్లే కదా! అది ఎందుకు బయటపెట్టడం లేదు. చెప్పాల్సిన బాధ్యత సీఎంగా మీపై ఉంది. అవినాష్‌రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారో సమాధానం చెప్పాలి. ఈ కేసులో ఆయన ప్రమేయం గురించి తెలిస్తే.. ఇంకేమైనా బయటకు వస్తాయని భయపడుతున్నారా? అంతభయం దేనికి? నేరుగా మాట్లాడాలంటే చెప్పండి. నాకు అభ్యంతరం లేదు. మీ సాక్షి ఛానల్‌కి వస్తా. డిబేట్ చేద్దాం. నిజానిజాలు బయటకు వస్తాయి. ఎవరేం చెప్తున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారు" అని సునీత వ్యాఖ్యానించారు.

షర్మిల పవర్‌ఫుల్ అవుతుందని జగన్ భయపడ్డారు

కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వైఎస్ షర్మిలకు సునీత అభినందనలు తెలిపారు. ఆమెను ఎంపీగా పోటీ చేయించాలని తన తండ్రి శాయశక్తులా ప్రయత్నించారని, ఈ క్రమంలోనే హత్యకు గురయ్యారని చెప్పారు. 2012లో జగన్ జైలుకు వెళితే 15 ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ గెలిచేలా షర్మిల కృషి చేశారన్నారు. మరో ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. అంత కష్టపడి వైకాపాను నిలబెట్టిన తర్వాత తను ఇంకా పవర్‌ఫుల్ అవుతుందని భయపడి జగన్ ఆమెను పక్కన పెట్టారన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.

## తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి

రెండుమూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయాలకు పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులను రావాలని చెప్పడం సరికాదన్నారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలాని చంద్రబాబు కోరారు. ఏ ఒక్క లబ్ధిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ ప్రక్రియను చేపట్టాలన్నారు. సీఎస్ తో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా తోనూ చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. పెన్షన్ ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెన్షన్‌ల విషయంలో వైసీపీ నేతలు, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారం పైనా చర్యలు తీసుకోవాలి ఎన్నికల ప్రధాన అధికారి మీనాను చంద్రబాబు కోరారు.

## కడప నుంచి షర్మిల. ఏపీలో కాంగ్రెస్ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు వీరే

చీపురుపల్లి - తుమ్మగంటి సూరినాయుడు, గజపతినగరం - గడపు కూర్మినాయుడు, విజయనగరం - సుంకరి సతీశ్ కుమార్, విశాఖ తూర్పు - గుత్తుల శ్రీనివాసరావు, మాడుగుల - బీబీఎస్ శ్రీనివాసరావు, పాడేరు (ఎస్టీ) - శటక బుల్లిబాబు, అనకాపల్లి - ఇల్లా రామ గంగాధరరావు, పెందుర్తి - పిరిడి భగత్, పాయకరావుపేట(ఎస్సీ)- బోని తాతారావు, తుని- జి.శ్రీనివాసరావు, ప్రత్తిపాడు- ఎస్‌వీవీ సత్యనారాయణ, పిఠాపురం- ఎం. సత్యానందరావు, కాకినాడ రూరల్- పిల్లి సత్యలక్ష్మి, పెద్దాపురం - తుమ్మల దొరబాబు, అనపర్తి- డా. యెల్ల శ్రీనివాసరావు, కాకినాడ సిటీ - చెక్క నూకరాజు, రామచంద్రాపురం - కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం- పాలెపు ధర్మారావు, అమలాపురం (ఎస్సీ) - ఐతాబత్తుల సుభాషిణి, రాజోలు (ఎస్సీ) - ఎస్.ప్రసన్నకుమార్, కొత్తపేట - రౌతు ఈశ్వరరావు, మండపేట - కామన ప్రభాకరరావు, రాజానగరం - ముంద్రు వెంకట శ్రీనివాస్, రాజమండ్రి సిటీ - బోడ లక్ష్మి వెంకట ప్రసన్న, రాజమండ్రి రూరల్ - బాలేపల్లి మురళీధర్, జగ్గంపేట - మారోతి వీవీ గణేశ్వరరావు, కొవ్వూరు (ఎస్సీ) - అరిగెల అరుణ కుమారి, నిడదవోలు - పెద్దిరెడ్డి సుబ్బారావు, పాలకొల్లు - కొలకలూరి అర్జునరావు, నరసాపురం - కానూరి ఉదయ భాస్కర కృష్ణప్రసాద్, భీమవరం - అంకెం సీతారాము, ఉండి - వేగేశ వెంకట గోపాలకృష్ణమ్, తణుకు - కడలి రామారావు, తాడేపల్లిగూడెం - మర్నీది శేఖర్, ఉంగుటూరు - పాతపాటి హరి కుమారరాజు, దెందులూరు - ఆలపాటి నర్సింహమూర్తి, పోలవరం (ఎస్టీ) - సృజన దువ్వెల, చింతలపూడి (ఎస్సీ) - వున్నమట్ల ఎలీజ, తిరువూరు (ఎస్సీ) - లాం తాంతియా కుమారి, నూజివీడు- మరీదు కృష్ణ, గుడివాడ - వడ్డాది గోవిందరావు, కైకలూరు- బొడ్డు నోబెల్, పెడన - శొంటి నాగరాజు, మచిలీపట్నం - అబ్దుల్ మతీన్, అవనిగడ్డ - అందే శ్రీరామమూర్తి, పామర్రు (ఎస్సీ) - డీవై దాస్, పెనమలూరు- ఎలిశాల సుబ్రహ్మణ్యం, మైలవరం - బొర్రా కిరణ్, నందిగామ (ఎస్సీ)- మందా వజ్రయ్య, పెదకూరపాడు - పమిడి నాగేశ్వరరావు, తాడికొండ (ఎస్సీ) - చిలకా విజయ్‌కుమార్, పొన్నూరు- జక్కా రవీంద్రనాథ్, వేమూరు (ఎస్సీ)- బూర్గా సుబ్బారావు, ప్రత్తిపాడు (ఎస్సీ)- కె.వినయ్ కుమార్, గుంటూరు తూర్పు - షేక్ మస్తాన్ వలీ, చిలకలూరిపేట - మద్దుల రాధాకృష్ణ, నరసరావుపేట -షేక్ మహబూబ్ బాషా, వినుకొండ - చెన్నా శ్రీనివాసరావు, గురజాల - టి.యలమందరెడ్డి, మాచర్ల - వై. రామచంద్రారెడ్డి, దర్శి - పొట్లూరి కొండారెడ్డి, అద్దంకి - అడుసుమిల్లి కిశోర్‌బాబు, ఒంగోలు - బి. రమేశ్ బాబు అలియాస్ బీఆర్ గౌస్, కందుకూరు - సయీద్ గౌస్ మొహిద్దీన్, కొండపి (ఎస్సీ) - శ్రీపతి సతీష్, మార్కాపురం - షేక్ సైదా, గిద్దలూరు - పగడాల పెద్ద రంగస్వామి, కనిగిరి - కదిరి భవాని, ఆత్మకూరు - చెవూరు శ్రీధరరెడ్డి, కొవ్వూరు - ఎన్.మోహన్, నెల్లూరు రూరల్ - షేక్ ఫయాజ్, సర్వేపల్లి - పూల చంద్రశేఖర్ గూడూరు (ఎస్సీ) - వేమయ్య చిల్లకూరి, సూళ్లూరుపేట (ఎస్సీ) - గాది తిలక్‌బాబు, ఉదయగిరి - సోము అనిల్ కుమార్‌రెడ్డి, బద్వేల్ (ఎస్సీ) - నీరుగట్టు దొర విజయజ్యోతి, కోడూరు (ఎస్సీ) - గోసాల దేవి, రాయచోటి - షేక్ అల్లాబక్ష్, నందికొట్కూరు (ఎస్సీ)- తొగురు ఆర్థర్, నంద్యాల - గోకుల కృష్ణారెడ్డి, కోడుమూరు (ఎస్సీ) - పరిగెళ్ల మురళీకృష్ణ, రాయదుర్గ్ - ఎంబీ చిన్న అప్పయ్య, ఉరవకొండ - వై.మధుసూదన్ రెడ్డి, గుంతకల్ - కావలి ప్రభాకర్, తాడిపత్రి - గుజ్జల నాగిరెడ్డి, శింగనమల (ఎస్సీ) - సాకె శైలజానాథ్, రాప్తాడు - ఆది ఆంధ్రా శంకరయ్య, మడకశిర (ఎస్సీ) - కరికెర సుధాకర్, హిందూపూరం - వి.నాగరాజు, పెనుకొండ - నరసింహప్ప, పుట్టపర్తి - మధుసూదన్ రెడ్డి, కదిరి - కేఎస్ షానవాజ్, తంబళ్లపల్లి - ఎం.ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి, పీలేరు - బి. సోమశేఖర్ రెడ్డి, మదనపల్లి - పవన్ కుమార్ రెడ్డి, పుంగనూరు -డా.జి.మురళీ మోహన్ యాదవ్, చంద్రగిరి - కనుపర్తి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి - డా. రాజేశ్‌నాయుడు పోతుగుంట, సత్యవేడు (ఎస్సీ) - బాలగురువం బాబు, నగరి - పోచారెడ్డి రాకేశ్ రెడ్డి, చిత్తూరు - జి.తికారామ్, పలమనేరు - బి. శివశంకర్, కుప్పం - ఆవుల గోవిందరాజులు (ఆవుల గోపి).

## పేదవాడి గుండెచప్పుడు జగన్‌కి మాత్రమే తెలుసు- వాసుపల్లి

ఈ సమావేశంలో కార్పొరేటర్లు కోడూరు అప్పల రత్నం, మేరీ జోన్స్, చెన్నా జానకిరామ్, జేసీఎస్ మండల అధ్యక్షుడు రామానంద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఆరుగురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ఎన్నికల సంఘం

నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిలను, గుంటూరు రేంజి ఐజీ పాలరాజును బదిలీ చేసింది.

కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి గౌతమి, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీషాను బదిలీ చేసింది. అంతేకాదు, బదిలీ అయిన వారు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఈసీ ఆదేశించింది.

## దండకారణ్యంలో భీకర ఎన్‌కౌంటర్

జరగనున్న నేపథ్యంలో దాడులు పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పేర్కొన్నారు.

మార్చి 27న కూడా బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. అందులో ఆరుగురు మావోయిస్టులను బలగాలు మట్టుబెట్టాయి. తాజా ఘటనతో కలిపి బస్తర్ ప్రాంతంలో ఇప్పటివరకు జరిగిన పలు ఎదురుకాల్పుల్లో మొత్తం 41 మంది మావోయిస్టులు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. బీజాపూర్ జిల్లా బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఈ స్థానానికి ఏప్రిల్ 19న తొలి విడతలోనే పోలింగ్ జరగనుంది.

విశాఖ సమాచారమ్

బుధవారం 03-04-2024

## కాళిదాసుకు అక్షర లక్షలు

భోజరాజు రాజ్యంలోని ఓ నలుగురు బ్రాహ్మణులు చాలా బీదవారు. మంచి కవిత్వం చెబితే రాజు ధనాన్ని ఇస్తాడన్న ఆశతో ఓ మంటపంలో కూర్చుని శ్లోకం రాయటం ప్రారంభిస్తారు. ఒక వ్యక్తి 'భోజనం దేహి రాజేంద్ర' అని, రెండో వ్యక్తి 'ఘృతసూప సమన్వితమ్' అని రెండు పాదాలు రాశారు. ఓ రాజా! పప్పు, నెయ్యిలతో కూడిన భోజనాన్ని మాకు అనుగ్రహించు అని ఈ రెండు పాదాలకు అర్థం. మిగిలిన రెండు పాదాలను పూర్తిచెయ్యలేక వారు నానా తంటాలు పడుతుంటారు.

ఇంతలో అటుగా వచ్చిన కాళిదాసు 'మాహిషంచ శరచ్చంద్ర చంద్రికా ధవళం దధీ' అని మూడు, నాలుగు పాదాలు పూర్తిచేస్తాడు. శరత్కాలంలో వెలిగే చంద్రుడి వంటి పరిమాణంలో ఉన్న గారెలు, ఆ శరత్కాలపు చంద్రుడు కురిపించే వెన్నెల వర్ణంతో సమానమైన స్వచ్ఛమైన పెరుగుతో కలిసిన భోజనం కావాలి ఆ బ్రాహ్మణులు రాజాస్థానానికి వెళ్లి శ్లోకం వినిపిస్తారు. భోజరాజు ఆ బ్రాహ్మణుల జీవితానికి సరిపడినంత ధనం ఇవ్వమని మంత్రిని ఆదేశించి, మూడు నాలుగు పాదాలు రాసిన కవికి అక్షరలక్షల ముత్యాలు ఇవ్వమంటాడు. శరత్కాల చంద్రుడిని ఇంత అందంగా వర్ణించగల కవి కాళిదాసు తప్ప మరొకరు లేరంటాడు భోజరాజు.

**16 కళల వెనక కథ ఇదీ-**

చంద్రుడికి ఈ కళలు రావటం వెనుక పురాణగాథ ఉంది. దక్షప్రజాపతి అశ్వని, భరణి మొదలైన తన 27 మంది కుమార్తెలను చంద్రుడికిచ్చి వివాహం చేస్తాడు. అందరినీ అనురాగంగా చూసుకుంటున్నప్పటికీ రోహిణి అంటే చంద్రుడికి ఎక్కువ ఇష్టం ఉండేది. ఆమెపై ఎక్కువ అనురాగం, ఆప్యాయత కనబరచేవాడు. ఇది సహించలేని మిగిలిన అక్కాచెల్లెళ్లు తండ్రితో విషయాన్ని చెబుతారు. అతడు చంద్రుడిని పిలిచి కుమార్తెలందరినీ సమానంగా చూసుకోవాలని హితవు చెబుతాడు. అయినా, చంద్రుడు తన పద్ధతి మార్చుకోకపోవటంతో ఆగ్రహించిన దక్షుడు అల్లుడనే ఆలోచన లేకుండా చంద్రుడికి క్షయవ్యాధి కలగాలని శపిస్తాడు. శాపం కారణంగా చంద్రుడు నానాటికీ క్షీణించసాగాడు. దీంతో అతని నుంచే వచ్చే వెన్నెల ఆగిపోయింది. లతలు, వృక్షాలు వాడిపోయాయి. కలువలు వికసించలేదు. ఓషధుల్లో గుణం నశించింది.

లోకానికి కలిగిన ఈ అకారణ దుఃఖాన్ని గమనించిన ఇంద్రాది దేవతలు చంద్రుడితో సహా బ్రహ్మదేవుడి వద్దకు వెళ్లి, చంద్రుడికి శాపవిముక్తి కలిగించమని ప్రార్థిస్తారు. ప్రభాస క్షేత్రంలో శివుడిని గురించి తపస్సు చెయ్యమని బ్రహ్మదేవుడు చెబుతాడు. ఆవిధంగా తపస్సు చేసిన చంద్రుడికి శివుడు ప్రత్యక్షమై రోజుకు ఒక కళ నశించేలా, తిరిగి 15 రోజుల తర్వాత రోజుకు ఒక కళ పెరుగుతూ పూర్ణచంద్రుడిగా పూర్ణిమ రోజున ప్రకాశించేలా అనుగ్రహిస్తాడు. ఇలా చంద్రుడి కళల్లో తగ్గుదల, పెరుగుదల కారణంగా ఏర్పడినవే శుక్ల, కృష్ణ పక్షాలు. ఈ విధంగా చంద్రుడికి పదహారు కళలు ఏర్పడ్డాయి. శరత్కాలంలో వచ్చే తొలి పూర్ణిమ ఆశ్వయుజ పూర్ణిమ. ఈ రోజుకు అనేక పేర్లు, ఈ రోజున 'కౌముద్యుత్సవం', 'కోజాగరీ' వ్రతాలు చేస్తారు. వాలఖిల్య మహర్షి ద్వారా కోజాగరీ వ్రతం వ్యాప్తిలోకి వచ్చింది. ఆశ్వయుజ పూర్ణిమను 'కౌమార పౌర్ణమాసి' పేరుతో కొన్ని చోట్ల పాటిస్తారు. మరికొందరు ఈ రోజున లక్ష్మీంద్ర కుబేర పూజ చేస్తారు. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో ఆశ్వయుజ పూర్ణిమ రోజున 'గొంతెమ్మ పండుగ' జరుపుకుంటారు. గొంతెమ్మ అంటే 'కుంతి' అని అర్థం. పార్వతీదేవికి ఉన్న పేర్లలో 'కుంతి పరమేశ్వరి' ఒకటి. అందువల్ల గొంతెమ్మ పండుగ పార్వతీదేవికి సంబంధించిందిగా తెలుస్తోంది. శరద్ పూర్ణిమ రోజున ఆరుబయట వెన్నెలలో పరమాన్నం వండి, దాని మీద చంద్రకిరణాలు పడేలా ఉంచి, ఆ ప్రసాదాన్ని స్వీకరించే ఆచారం కొన్నిప్రాంతాల్లో ఉంది.

**ఎన్నో నోములు మరెన్నో పూజలు**

శరద్ పూర్ణిమ వ్రతాన్ని కొన్ని ప్రాంతాల్లో ఆచరిస్తారు. ఇందుకు సంబంధించిన కథ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వకాలంలో ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంపతులకు కలిగిన బిడ్డ ఏమాత్రం అంగసౌష్టవం లేకుండా ఉండేది. ఓ సిద్ధ పురుషుడి సూచనతో ఆ దంపతులు అప్పటికే కన్యగా ఎదిగిన తమ బిడ్డతో 'శరత్పూర్ణిమ' నోము నోయించారు. శరత్కాలం ప్రారంభమైన తొలిరోజున ఆరుబయట చంద్రకాంతిలో ఉండేలా వెండితో చేసిన అమ్మవారి ప్రతిమను అర్చించి, వెండితో చేసిన చంద్రుడి ప్రతిమను దానం చేయిస్తారు. ఇలా చంద్రుడిలో ఉండే పదహారు కళలకు ప్రతీకగా శుక్ల పక్షమంతా చేయిస్తారు. తిరిగి కార్తికమాసం శుక్ల పక్షంలో కూడా ఈ విధానంలో అర్చనలు చేయిస్తారు. ఇలా మూడేళ్లు చేయగానే ఆ కన్య సుందరిగా ప్రకాశించింది.

ఖగోళ విజ్ఞానపరంగా చూస్తే ఆశ్వయుజ మాస ప్రారంభంలో ఆకాశంలో అగస్త్య నక్షత్రం కనిపిస్తుంది. ఇది శరత్కాలానికి ప్రారంభ సూచిక. ఈ నక్షత్రం కనిపించగానే రాజులు దండయాత్రలకు బయల్దేరటానికి సిద్ధపడేవారని కాళిదాస మహాకవి రఘువంశ కావ్యంలో రాశాడు. మనస్సును ఆహ్లాద పరిచే సౌందర్యం శరచ్చంద్రుడిలో ఉంది. ముఖచంద్రుడు అనడంలో అంతరార్థం ఇదే. తాను ప్రశాంతంగా ఉంటూ తన తోటి వారిని కూడా ప్రశాంతంగా ఉంచే వారే నిజమైన ఆధ్యాత్మిక సాధకులు అవుతారు. మనవల్ల సమాజం ఉద్వేగం పొందని స్థితిలో ఉన్నా, సమాజం వల్ల మనం ఉద్వేగానికి లోనుకాని స్థితిలో ఉన్నా మానవ జీవనం ఆత్మజీవనం అవుతుంది. కార్తీక పూర్ణిమ రోజున ఆచరించే వ్రతాల్లో భక్తేశ్వర వ్రతం స్త్రీలకు సౌభాగ్యం కలిగించే వ్రతంగా చేసుకునే ఆచారం ఉంది.

చంద్రుడు పదహారు కళలతో ఉంటాడని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఆ కళలు 1.అమృత 2.మానద 3.పూష 4.తుష్టి 5.సృష్టి 6.రతి 7.ధృతి 8.శశిని 9.చంద్రిక 10.కాంతి 11.జ్యోత్స్న 12.శ్రీ 13.ప్రీతి 14.అంగద 15.పూర్ణ 16.పూర్ణామృత.

## 10వ సారి విద్యుత్ చార్జీలు పెంచిన జగన్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2019 ఎన్నికలలో 151సీట్లుతో అధికారం ఇచ్చి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఓట్లు వేసిన ప్రజలపై పగబెట్టి ముచ్చటగా 10వ సారి కరెంట్ చార్జీల పెంచి ఎన్నికల ముందు షాక్ ఇస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు ధ్వజమెత్తారు. దాదాపు 5 సంవత్సరాలుగా విద్యుత్ ఛార్జీలు మోత వైసిపి ప్రభుత్వం కరెంటు వినియోగదారులపై వేస్తూ ఎన్నికలకు ముందు కూడా వినియోగదారులను వదిలి పెట్టదల్చుకోలేదని ఇంధన చార్జీల సర్దుబాటు పేరుతో 1148.72 కోట్లు వినియోగదారుల నుండి వసూలు చేసి జెన్కోకి చెల్లించాలంటూ విద్యుత్ కంపెనీ సంస్థలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ( ఏపీ ఈ ఆర్ సి) ఆదేశించిందని దీనికి వెరియబుల్ చార్జీలతో కలుపుకుంటే 2148 కోట్ల భారం ప్రజల నెత్తిన వేశారని విశ్వసనీయంగా తెలిసిందని వెంకటరావు తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో విద్యుత్ చార్జీలు పెంచమని నాణ్యమైన కరెంటు, కోతల లేని కరెంటు అందిస్తామని చెప్పి 57 నెలల కాలంలో తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలను నట్టేట ముంచారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. బొగ్గు, ఇతర ఇంధన ఉత్పత్తుల కోసం చేస్తున్న వ్యయాలకు, డిస్కములకు సరఫరా చేసిన విద్యుత్ ధరకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉందని ఈ ఆర్ సి ముందు జెన్కో వాదించడం వల్ల ఈ వ్యత్యాసాలు 2018-19లో 37.33 కోట్లు 2019-20లో 205.11 కోట్లు 2022-23లో 906.28 మొత్తంగా 1148.72 కోట్లు అదనంగా ఖర్చయిందని, ఈ ఖర్చును కరెంటు వినియోగదారుల నుండి వసూలు చేసుకోవడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం ట్రూ అఫ్ చార్జీలు పేరుతో విద్యుత్ నియంత్రణ మండలికి ఆదేశాలు ఇవ్వడంతో ఏప్రిల్ నెల నుండి వసూలకు బిల్లులు రెడీ చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. యూనిట్‌కి సంబంధించి వేరియబుల్ కాస్ట్ యూనిటీ పెంచడం వల్ల ఈ సవరణ చలన ధరలు 2023 ఆర్థిక సంవత్సరం నుంచి వర్తిస్తాయని ఈ ఆర్ సి స్పష్టం చేసిందని ఇది కూడా వినియోగదారులపై పడే వీలుందని మరో1000 కోట్లు భారం పడే అవకాశం ఉందని విద్యుత్ రంగ నిపుణులు అంచనాలు వేస్తున్నారని దీంతో మొత్తంగా వినియోగదారులపై 2148.72 కోట్లు భారం ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం వేస్తున్నందున మే నెలలో జరిగే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని వెంకటరావు పిలుపునిచ్చారు.

## వైకాపాను ఆదరించండి: జెడ్పీటీసీ రాంబాబు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం ఆర్. భీమవరంలో జడ్పీటీసీ దొండా రాంబాబు, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న ఐదేళ్ల పాలనలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, మళ్ళీ జగనన్నను గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైకాపా తరపున అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్న కరణం ధర్మశ్రీ, బూడి ముత్యాలనాయుడులను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఇప్పటికే ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఆయన కుమారుడు సూర్య కూడా తన తండ్రి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో అడుగు పెట్టారు. మంగళవారం బుచ్చయ్యపేట మండలం ఆర్. భీమవరంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. జడ్పీటీసీ దొండా రాంబాబు, స్థానిక సర్పంచ్ అమ్మునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పలరాజు, పిఏసిఎస్ డైరెక్టర్ గొల్లవిల్లి సత్యన్నారాయణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు, వృద్ధులకు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు ఇంటి వద్దనే అందించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వికలాంగులు వృద్ధులకు సామాజిక పెన్షన్లు సచివాలయం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా అందించాలని డాక్టర్ల ఫారం కన్వీనర్ డాక్టర్ సురేష్ మీనన్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రతి సచివాలయంలోనూ పది మంది ఉద్యోగులు ఉన్న దృష్ట్యా అందరికీ సమానంగా పెన్షన్లు పంపుతూ ఇంటింటికి పంపి దివ్యాంగులు వృద్ధులను ఇంటి వద్దనే పెన్షన్ వచ్చే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. అదే రకంగా ఇంటికి వచ్చే విధానం కుదరని పక్షం లో బ్యాంకు ఎకౌంట్లో జమ అయ్యే పెన్షన్ విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక ప్రోగ్రాంలో బటన్ నొక్కుకోవడం ద్వారా బ్యాంకు ఖాతాలోకి అమౌంట్ జమఅవటం అందరికీ తెలిసిన విషయమే. ఆ విధానాన్ని దివ్యాంగులు మరియు వృద్ధులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

# ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు



**విజయనగరం:** ఎన్నికల్లో పాల్గొనే విభిన్న ప్రతిభావంతులకు ఎన్నికల కమిషన్ పలు ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని జిల్లాలోని దివ్యాంగులంతా శతశాతం తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో డిఎంసిఏఇ సమావేశం మంగళవారం జరిగింది. ఎన్నికల్లో దివ్యాంగులకు కల్పించనున్న సౌకర్యాలపై ఈ సమావేశంలో చర్చించారు. దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ దివ్యాంగులకు కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాలను వివరించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలతో పాటు, దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేదని, వారు నేరుగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లవచ్చునని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సాక్ష్యం యాప్, వారికి ఎంతో సహాయకారిగా ఉంటుందని, దీనిని ప్రతీఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఓటరు జాబితాలో దివ్యాంగులుగా నమోదై ఉండీ, సదరం ధృవపత్రం ప్రకారం తమకు 40 శాతంపైబడి వికలాంగత్వం ఉంటే, వారు ఇంటివద్దనుంచే ఓటు వేసే అవకాశం ఉందన్నారు. సాక్ష్యం యాప్ ద్వారా హోమ్ ఓటింగ్ కోసం ముందస్తుగా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రానికి చేరుకోవడానికి తమకు రవాణా సౌకర్యం కావాలన్నా, ఓటరు జాబితాలో పేరు తెలుసుకోవాలన్నా, తమ పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవాలన్నా, వీల్‌ఛైర్, వలంటీర్ సౌకర్యం కాల్సివచ్చినా ఈ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వాయిస్ అసిస్టెంట్, టెక్ట్స్ టు స్పీచ్ తదితర సదుపాయాలు కూడా ఈ యాప్‌లో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 580 వీల్ ఛైర్లను ఎన్నికల రోజు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వలంటీర్లుగా 18 ఏళ్ల లోపు వయసు గల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కేడెట్లను నియమిస్తామని తెలిపారు.

అంధులకు బ్రెయిలీ లిపిలో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 10,550 మంది అంధులు ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నారని చెప్పారు. అలాగే ప్రతీ పోలింగ్ కేంద్రం వద్దా బ్రెయిలీ లిపిలో నమూనా బ్యాలెట్ పేపర్‌ను ఏర్పాటు చేస్తామని, దాని ద్వారా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయ వచ్చునని తెలిపారు. ఇవిఎంలపైనా బ్రెయిలీ లిపిలో నంబర్లు ఉంటాయన్నారు. లేదా వలంటీర్‌ను ఉపయోగించుకొని తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చునని సూచించారు. చూపు తక్కువగా ఉన్న వారి కోసం భూతద్దాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఐదు దశల్లో ఓటు వేసే ప్రక్రియ పూర్తి అవుతుందని, ఇది కూడా చాలావరకు విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగానే రూపొందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఎడి జివిబి జగదీష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, విద్యాశాఖ ఎడి బి.గౌరీశంకర్, కమిటీ సభ్యులు, సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విజవంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులదే



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలను విజయ వంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులపైనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అరకు నియోజకవర్గం సెక్టర్ అధికారులకు నియోజవర్గం స్థాయి మాస్టర్ ట్రైనీలకు పోలింగ్ ప్రక్రియ, ఈ విఎంలు ఏర్పాటు, సెక్టర్ అధికారుల బాధ్యతలు, విధులుపై మంగళవారం మూడవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగుకు ముందు, పోలింగ్ తరువాత నిర్వహించ వలసిన ప్రక్రియలో సెక్టర్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజు ఈ వి ఎంల నిర్వహణ, అనంతరం ఈ వి ఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు చేర వేయవలసిన బాధ్యతలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో బాధ్యతా రాహిత్యం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి లోటు పాట్లుంటే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించి సరిచేయాలని చెప్పారు. పోలింగ్ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సెక్టర్ అధికారి పరిధిలో సుమారు 8 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ప్రతీ పోలింగ్ కేంద్రం, రూటులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

**ఓటింగ్ యంత్రాలు పరిశీలన**

డిస్ట్రిబూషన్ కేంద్రంలో చెక్ లిస్టు ప్రకారం ఈ వి ఎం యంత్రాలు సక్రమంగా పోలింగ్ అధికారులకు అందిందినది లేనిది క్షణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. కంట్రోల్ యూనిట్, వివి పాట్, బ్యాలెట్ యూనిట్లను సంబంధిత పోలింగ్ కేంద్రానికి మ్యాపింగ్ చేసిన యంత్రాలు వచ్చింది లేనిది సరిచూసుకోవాలని అన్నారు.అనంతరం ఎన్నికల సిబ్బందిని సంబంధిత నిర్దేశించిన వాహనంలో ఎక్కంచి పోలింగ్ కేంద్రానికి తరలించాలని సూచించారు.

**ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్**

పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేసారు. పోలింగ్ ఏజెంట్లకు ముందుగానే సమాచారం అందించాలని చెప్పారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోలింగ్ విజయవంతమైతే పోలింగ్ విజయవంతం అవుతుందన్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి పోలింగ్ అధికారుల నుండి పార్లమెంటుకు,అసెంబ్లీకి ఓటు హక్కు వినియోగించి బయటకు వెళ్లే విధానం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**పోల్ డే బాధ్యతలు**

పోలింగ్ రోజు పోలింగ్ అధికారులకు సెక్టర్ అధికారులు సహాయ కారిగా వ్యవహరించాలని అన్నారు. అవసరమైన చోట ఈ వి ఎంలు మార్చడం, ఓటర్ల సంఖ్య, జరుగుతున్న సంఘటనలు, ప్రతీ రెండు గంటలకు పోలింగ్ పర్సంటేజ్ వివరాలు, పోలింగ్ జరుగుతున్న తీరుపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించడం, పోలింగ్ అనంతరం ప్రణాకాబద్ధంగా ఎన్నికల యంత్రాలను, పోలింగ్ పార్టీలు తిరిగి వచ్చేలా చూసుకోవాలన్నారు.

**ఓటింగ్ పర్వం దేశానికే గర్వం**

సార్వత్రిక ఎన్నికలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచాలని అన్నారు. ఓటింగ్ పర్వం దేశానికే గర్వం అని ముందుగా జిల్లా కలెక్టర్ చెప్పి అనంతరం అధికారులతో చెప్పించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్, అరకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి ఆర్ ఓ, పద్మావతి, ఎస్ సిలు వివి ఎస్. శర్మ, పి.అంబేద్కర్, అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులు, ఎ ఎల్ ఎం టీలు తదితరులు పాల్గొన్నారు.

# రోజూ 15 నిమిషాల పాటు పాదాలను గోరువెచ్చని నీటిలో నానబెట్టండి




సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి డబ్బు అవసరం. ఈ డబ్బు సంపాదించేందుకు రాత్రింబవళ్లు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాం. చాలా మంది దూరంతో నిమిత్తం లేకుండా ఆఫీసుకు వెళ్లేందుకు బస్సు, రైలు తదితర మార్గాల్లో గంటల తరబడి ప్రయాణం చేస్తుంటారు.

అలా ప్రయాణిస్తున్నప్పుడు చాలా మందికి కూర్చోవడానికి సీటు కూడా దొరకదు, నిలబడదు. ఇలా గంటల తరబడి నిలబడి ప్రయాణించే వారికి ప్రతిరోజూ విపరీతమైన కాళ్ల నొప్పులు రావడంతో పాటు విపరీతమైన అలసట కూడా రావచ్చు.

ఇది కాకుండా, అధిక పనిభారం మరియు లక్ష్యాల కారణంగా కార్యాలయంలో చాలా ఒత్తిడి మరియు టెన్షన్ ఉంటుంది. ఫలితంగా, రాత్రిపూట ప్రశాంతమైన నిద్రను పొందలేరు మరియు దాని కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు.

అయితే రోజూ రాత్రి పడుకునే ముందు పాదాలను గోరువెచ్చని నీటిలో 15 నిమిషాల పాటు నానబెట్టడం వల్ల చాలా ప్రయోజనాలను పొందవచ్చు. గోరువెచ్చని నీటిలో పాదాలను నానబెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింద ఉన్నాయి.

పాదాల అలసట నుండి ఉపశమనం కలిగిస్తుంది రోజూ ఎక్కువసేపు ప్రయాణించే వ్యక్తులు వారి పాదాలలో తీవ్రమైన నొప్పి మరియు అలసటను అనుభవించవచ్చు. ఇలా ఎదురయ్యే నొప్పి, అలసటను పోగొట్టాలంటే వెడల్పాటి బాత్ టబ్‌లో గోరువెచ్చని నీళ్లను నింపి, అందులో కొద్దిగా ఎప్సమ్ సాల్ట్ మిక్స్ చేసి ఆ నీటిలో పాదాలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. ఇలా చేయడం వల్ల కాళ్లలోని రక్తనాళాలు వ్యాకోచించి, కాళ్లకు రక్తప్రసరణ పెరిగి, కాళ్ల కండరాలు సడలించి, టెన్షన్ నుంచి ఉపశమనం పొంది, వాపు తగ్గుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది మన పాదాలు శరీరంలోని ప్రెజర్ పాయింట్లు మరియు నరాల చివరలతో అనుసంధానించబడి ఉంటాయి. అలాంటి పాదాలను రోజూ గోరువెచ్చని నీటిలో నానబెట్టడం వల్ల పాదాల్లోని ప్రెజర్ పాయింట్స్ అన్నీ యాక్టివేట్ అయి శరీరం మొత్తం రిలాక్స్ అవుతుంది. కాబట్టి తదుపరిసారి మీరు ఒత్తిడికి గురైనప్పుడు, మీ పాదాలను గోరువెచ్చని నీటిలో 15 నిమిషాలు నానబెట్టండి.

రక్త ప్రసరణ మెరుగుపడుతుంది శరీరంలో రక్తప్రసరణ బాగా జరిగితే ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇది రక్త నాళాలను విస్తరిస్తుంది మరియు శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మధుమేహం, ఆర్థరైటిస్ లేదా పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధితో బాధపడేవారికి కూడా ఇది మంచిది.

శక్తి ప్రవాహం మెరుగుపడుతుంది గోరువెచ్చని నీటిలో పాదాలను నానబెట్టడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మరియు శక్తి ప్రవాహం మెరుగుపడుతుంది. సాధారణంగా శరీరంలోని కండరాలు దృఢంగా ఉన్నప్పుడు, అది రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. కానీ కండరాలు సడలించినప్పుడు, అది రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు శరీరంలో శక్తిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

శరీరానికి మంచి విశ్రాంతిని ఇస్తుంది మరియు మంచి నిద్ర పొందడంలో సహాయపడుతుంది. ప్రధానంగా పాదాలను నీటిలో నానబెట్టడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గి త్వరగా గాఢ నిద్ర వస్తుంది.

# ఈ సీరమ్ రోజూ రాస్తే చాలు నిత్య యౌవనం మీ సొంతం



వయసు పెరిగే కొద్దీ ముఖ సౌందర్యం దెబ్బతింటుంది. పింపుల్స్, ముడతలు, చారలు పడుతుంటాయి. సరైన జాగ్రత్తలు తీసుకుంటే మాత్రం వయస్సు మీద పడినా వృద్ధాప్యం దరిచేరకుండా నిత్య యౌవనంగా ఉండవచ్చంటున్నారు. అంటే ఏజింగ్ సమస్య నుంచి సులభంగా బయటపడవచ్చు.

అంతర్గత ఆరోగ్యంతో పాటు బాహ్య ఆరోగ్యం కూడా కాపాడుకవాల్సి ఉంటుంది. ముఖ్యంగా చర్మం సంరక్షణ చాలా అవసరం. ప్రకృతిలో లభించే పదార్థాలు లేదా వస్తువులతో సహజసిద్ధంగా ఏజీయింగ్ సమస్యను దూరం చేయవచ్చు. దీనికోసం అల్లోవెరాతో యంటీ ఏజింగ్ ఫేస్ సీరమ్ ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అల్లోవెరా, బీటా కెరోటిన్, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అల్లోవెరా అనేది మీ చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో దోహదపడుతుంది. అల్లోవెరాలో యాంటీ ఏజీయింగ్ గుణాలు చాలా ఎక్కువ. పెరుగుతున్న వయస్సుతో పాటు కన్పించే లక్షణాల్ని ఇవి దూరం చేస్తాయి.

అల్లోవెరాతో ఫేస్ సీరమ్ తయారు చేసేందుకు అల్లోవెరా జెల్ 4 చెంచాలు, విటమిన్ ఇ క్యాప్సూల్స్ 3, రోజ్ వాటర్ 2 చెంచాలు, గ్లిసరిన్ ఒక చెంచా, ఎసెన్షియల్ ఆయిల్ కొద్దిగా అవసరం. అల్లోవెరా ఫేస్ సీరమ్ తయారు చేసేందుకు ముందుగా చిన్న గిన్నె తీసుకోవాలి. ఇందులో 4 చెంచాల అల్లోవెరా జెల్, 2 చెంచాల రోజ్ వాటర్, 1 చెంచా గ్లిసరిన్ వేయాలి. ఆ తరువాత ఇందులో విటమిన్ ఇ క్యాప్సూల్స్ వేయాలి. ఇందులో కొద్దిగా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలపవచ్చు. అన్నింటినీ బాగా కలుపుకోవాలి. అంతే మీక్కావల్సిన అల్లోవెరా ఫేస్ సీరమ్ తయారైనట్టే.

# వేరుశెనగను 'పేదల జీడిపప్పు' అని ఎందుకు అంటారు



పీచు, ప్రొటీన్‌తో కూడిన వేరుశెనగ ఆరోగ్యానికి నిధి కంటే తక్కువ కాదు. శనగ ఆకలిని తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. వేరుశెనగ మాంగనీస్, కాల్షియం, కార్బోహైడ్రేట్ల వంటి పోషకాల నిల్వ. దీన్ని ఉపయోగించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ తినమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు, కానీ ప్రస్తుతం డ్రై ఫ్రూట్స్ చాలా ఖరీదైనవిగా మారాయి, అవి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో మార్కెట్‌లో చౌకగా లభించే వేరుశనగ అనేక డ్రై ఫ్రూట్స్‌ను ఒక్కటే చేయగలదు. వేరుశనగలోని ఈ గుణాలను చూసి దీనిని పేదల జీడిపప్పు అని కూడా అంటారు.

వేరుశెనగ తీసుకోవడం వల్ల చాలా తీవ్రమైన వ్యాధులు మీకు దూరంగా ఉంటాయి. మీరు పెరుగుతున్న స్థూలకాయంతో బాధపడుతున్నట్లయితే మీరు పదే పదే ఆకలితో ఉన్నట్లయితే, వేరుశెనగ మీకు ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించవచ్చు. వేరుశెనగ తినడం వల్ల ఆకలి తగ్గుతుంది, దీని వల్ల శరీరంలో కొవ్వు క్రమంగా తగ్గడం ప్రారంభమవుతుంది. ఊబకాయం ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. మధుమేహం ప్రారంభ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వేరుశెనగ తీసుకోవడం ప్రారంభించండి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడానికి పనిచేస్తుంది.

**చర్మానికి ప్రయోజనాలు**

వేరుశెనగలో ఉండే పాలీఫెనోలిక్ యాంటీ-ఆక్సిడెంట్ల లక్షణాలు క్యాన్సర్‌కు వ్యతిరేకంగా ప్రభావాన్ని చూపుతాయి, కాబట్టి వేరుశెనగ వినియోగం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వేరుశెనగలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ని బయటకు తీసి ఆరోగ్యవంతంగా చేస్తుంది. వేరుశెనగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వేరుశెనగ తీసుకోవడం వల్ల జీవక్రియ బాగానే ఉంటుందని, దీని వల్ల పొట్ట సమస్య తగ్గుతుంది.

# కూరగాయలు మరియు పండ్లుతో మీ జుట్టు నిగనిగలాడేలా



మందపాటి నల్లని పొడవాటి జుట్టు చాలా మంది మహిళల కల! చాలా మంది జుట్టు పెరగడానికి చాలా కాలం పాటు జుట్టును కత్తిరించరు. కానీ మీరు కోరుకుంటే, మీరు ఇకపై కనుగొనలేరు. పొడవాటి జుట్టు కావాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు, కానీ చాలా ప్రయత్నించినా, వారు పొడవాటి జుట్టును పొందలేరు. ఆశించిన ఫలితాలు రాకుండా చాలా మంది నిరాశకు గురవుతున్నారు. జుట్టు మీ శరీరంలోని అత్యంత సున్నితమైన భాగాలలో ఒకటి. కఠినమైన వాతావరణంతో సంబంధం లేకుండా, అది శీతాకాలం లేదా వేసవి కాలం కావచ్చు, మీ జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది.

ఆహారం నుండి జన్యుశాస్త్రం వరకు ఒత్తిడి మరియు పర్యావరణం వరకు, మందపాటి మరియు పొడవాటి జుట్టు కలిగి ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. ఖరీదైన షాంపూలు, కండిషనర్లు వాడుతూ జుట్టు పెంచుకుంటారు. అయితే అందరూ అలా చేయలేరుగా అలాంటి వారు ఏమి చేస్తారు? జుట్టు కోసం పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. బదులుగా, మీ రోజువారీ ఆహారంలో కొన్ని ఆహారాలను చేర్చండి. వెంట్రుకలతో పాటు శరీరానికి సరిపడా పోషకాలున్న ఆహారాలు అనేకం ఉన్నాయి.

**గుమ్మడికాయ** గుమ్మడికాయలో ఐరన్ మరియు బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. జుట్టు పెరుగుదల మరియు బలానికి ఇది ముఖ్యమైన విటమిన్. గుమ్మడికాయలో విటమిన్ సి మరియు ఇ పుష్కలంగా ఉన్నాయి, ఇది మీ శరీర కణాలను దెబ్బతినకుండా రిపేర్ చేయడంలో సహాయ పడుతుంది. మీ జుట్టు పొడవుగా పెరగడానికి ఈ కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి.

**ఆకు కూరలు** ఆకుకూరల్లో విటమిన్ ఎ, సి, కెరోటిన్, ఫోలేట్ మరియు పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కెరాటిన్‌ను అందిస్తాయి. ఇది మీ జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. అలాగే గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది సెబమ్‌ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది మరియు స్కాల్ప్‌ను ఆరోగ్యంగా మరియు హైడ్రేట్‌గా ఉంచుతుంది.

కారెట్ క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది, ఇది మీ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. జుట్టుతో సహా శరీర కణాల పెరుగుదలకు విటమిన్ ఎ అవసరం. ఇది వేగంగా జుట్టు పెరుగుదలకు సరైన ఆహారంగా చేస్తుంది మరియు మీ జుట్టుకు మృదువైన ప్రకాశాన్ని ఇస్తుంది.

**చిలగడదుంపలు** తీపి బంగాళాదుంపలు బీటా-కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం, ఇది శరీర వినియోగం కోసం విటమిన్ ఎగా మార్చబడుతుంది. విటమిన్ ఎ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**క్యాప్సికమ్** ఎరుపు మరియు పసుపు బెల్ పెప్పర్‌లలో మంచి మొత్తంలో యాంటీఆక్సిడెంట్-రిచ్ విటమిన్ సి ఉంటుంది, ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఈ విటమిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది మీ జుట్టు మూలాలను బలపరుస్తుంది మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి జుట్టును రక్షిస్తుంది.

**అవకాడో** అవోకాడో అత్యంత ఆరోగ్యకరమైన పండ్లలో ఒకటి. ఇది ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు బయోటిన్‌తో నిండి ఉంటుంది. ఈ పండు అనేక హెయిర్ మాస్కలలో ప్రముఖమైన పదార్థం. ఇందులో ఉండే విటమిన్ ఇ, జుట్టుకు పోషణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. అవోకాడో ఆక్సీకరణ ఒత్తిడి మరియు నష్టం నుండి శిరోజాలను రక్షిస్తుంది.

**అరటిపండు** అరటిపండులో సహజ నూనెలు, అనేక విటమిన్లు మరియు పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు రాలడం మరియు చివర్ల చివర్లకు చికిత్స చేయడంలో సహాయపడే ముఖ్యమైన పండు. అలాగే, ఇది బలమైన జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. అరటిపండ్లు సహజంగా జుట్టు స్థితిస్థాపకతను పెంచుతాయి, అయితే మీ స్కాల్ప్ రంధ్రాలను అన్‌లాగ్ చేయడం మరియు చుండ్రు సమస్యలను నివారిస్తుంది.

**బొప్పాయి** బొప్పాయిలో విటమిన్ ఎ, సి మరియు ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. మీ ఫోలికల్స్‌లో జుట్టు పెరుగుదలను ఉత్తేజ పరిచేందుకు ఇవి చాలా అవసరం. బొప్పాయి దాని సహజ యాంటీ ఫంగల్ లక్షణాలతో చుండ్రును నిరోధిస్తుంది మరియు మీ జుట్టుకు లోతైన కండిషనింగ్‌ను అందిస్తుంది.

సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది నిమ్మ, నారింజ మరియు ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. బెర్రీస్ విటమిన్ సి మరియు కొల్లాజెన్ కలిగి ఉంటాయి, ఇవి జుట్టును బలపరుస్తాయి. ఇటువంటి పండ్లు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి మరియు తలలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ ద్వారా ఆక్సీకరణ నష్టం నుండి జుట్టు మూలాలను రక్షిస్తాయి.

**బ్లూబెర్రీస్** ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కాస్మెటిక్ సైన్స్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, జుట్టు రాలడానికి మరియు అనారోగ్యకరమైన స్కాల్ప్‌కు ప్రధాన కారణాలలో ఒకటి ఆక్సీకరణ ఒత్తిడి. అందువల్ల, మీ తల చర్మం మరియు జుట్టును ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంచే విటమిన్ బి మరియు ప్రోయాంతోసైనిడిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లను తీసుకోవాలి.

# పాలకూరతో ఎన్నో ప్రయోజనాలు



పాలకూర మంచి ఔషధంలా పని చేస్తుంది.

పాలకూరను ఆహారంలో భాగం చేసుకుంటే గుండె జబ్బులను దూరం చేసుకోవచ్చు. పాలకూరలో ఉండే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. పాలకూరలోని విటమిన్ బి శరీర మెటబాలిజాన్ని మెరుగు పరుస్తుంది. పాలకూరను రసంలా తీసి అందులో కాస్త అల్లం, నిమ్మరసం చేర్చి తీసుకుంటే అధిక బరువు కంట్రోల్ అవుతుంది. పాలకూరను ఉడికించుకుని ఆ రసంలో కొద్దిగా ఉప్పు, కూరగాయలు వేసి సూప్‌లా చేసుకుని తాగవచ్చు. కిడ్నీ స్టోన్స్ సమస్య ఉన్నవారు పాలకూరను తీసుకోరాదు.

ఆకు కూరలంటే చాలామంది తేలిగ్గా తీసేస్తుంటారు. కానీ వాటిలో కావల్సినన్న పోషకాలుంటాయి. పాలకూర తీసుకుంటే మధుమేహం ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ నియంత్రణను మెరుగుపరచడం, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడం, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఇంకా ఏమేమి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాము. రక్తహీనత లేదా అనీమియాతో బాధపడే వారికి

# విటమిన్ బి12 లోపం వల్ల శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి

మన శరీరం మెరుగ్గా పనిచేయడానికి రోజూ చాలా రకాల విటమిన్లు అవసరమవుతాయి. కానీ నేటి చెడు ఆహారం వల్ల శరీరానికి ఖచ్చితంగా విటమిన్లు అందడం లేదు. దీంతో విటమిన్ లోపం ఏర్పడుతోంది. వీరిలో విటమిన్ బి12 లోపం ఎక్కువగా కనిపిస్తుంది.

వైద్యుల ప్రకారం, విటమిన్ బి12 పని ఎర్ర రక్త కణాలను తయారు చేయడం. అలాగే నాడీ వ్యవస్థను మెరుగ్గా ఉంచడం. దీని లోపం మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ విటమిన్ లోపాన్ని తేలికగా తీసుకోకూడదు.

విటమిన్ బి12 లోపం బలహీనత, నరాల సమస్యలు, చర్మం పసుపు రంగు, బరువు తగ్గడం, హృదయ స్పందన రేటు పెరగడం వంటి సమస్యలను కలిగిస్తుంది. శరీరంలో ఈ విటమిన్ నిరంతరం లోపిస్తే తలనొప్పి, ఏ పనిలో శ్రద్ధ లేకపోవడం, నోటిలో బొబ్బలు వంటి సమస్యలు వస్తాయి.

**రోజుకు ఎంత విటమిన్ బి12 అవసరం:** ఒక వయోజన వ్యక్తికి ప్రతిరోజూ 2.4 మైక్రోగ్రాముల విటమిన్ బి12 అవసరం. ఇంత విటమిన్ లభించకపోతే శరీరంలో దాని లోపం మొదలవుతుంది. దీన్ని గుర్తించడానికి విటమిన్ 12 రెగ్యులర్ చెకప్ చేయండి. తగ్గిపోతే, ఆహారంపై శ్రద్ధ వహించండి. తర్వాత వైద్యున్ని సంప్రదించడం మంచిది. విటమిన్ బి12 ఇంట్రామస్కులర్ ఇంజెక్షన్ తీసుకోవాలని వైద్యుడు సలహా ఇవ్వవచ్చు.



**ఈ ఆహారాలను ఆహారంలో చేర్చుకోండి:** శరీరంలో విటమిన్ బి12 లోపాన్ని అధిగమించడానికి మీరు బాదం, పాలు, పెరుగు, చేపలు, గుడ్లు లేదా రెడ్ మీట్ వంటి ఆరోగ్యకరమైన వాటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. ఈ ఆహారాలు కాకుండా మీ ఆహారంలో ఆకుపచ్చ, ఆకు కూరలను చేర్చండి. అలాగే, రోజంతా సరైన మొత్తంలో నీరు తాగండి.

# ఇంతకంటే కక్ష మరొకటి ఉందా? - రమణి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం మర్రిపాలెం ఉడా లేఔట్‌లో ప్రెస్ మీట్ జరిగిన సందర్భంగా పేడాడ రమణికుమారి మాట్లాడుతూ 'వారి ముఖ్య ఉద్దేశం, ఫోకస్ వాలంటీర్ వ్యవస్థను దెబ్బతీయాలనేదే. వీళ్ళు చంద్రబాబు తరఫునే పనిచేస్తున్నారనేదే దేశమంతా తెలుసు. ఈ వ్యవస్థను దెబ్బతీయాలనే చంద్రబాబు ఉద్దేశం, ఆ చెడ్డ పేరు తనమీదకు రాకూడదనే ఈ సంస్థతో చేయించాడు. గత నాలుగేన్నరేళ్లుగా తమ మనుమడు జగన్ ఇస్తున్న పింఛన్ తీసుకుంటున్న వృద్ధులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. దాన్ని ఒక్క సారిగా లింక్ కట్ చేయించారు. ఇది ఒక్క రోజు ఇబ్బంది అనేది ఒకటైతే, అయనొస్తే రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవాలి. ఇప్పటికీ 2014-19 మధ్య పాత రోజులు ఇంకా గుర్తుండే ఉంటాయి. కాళ్లరిగేలా పింఛన్ కోసం తిరగాల్సిన పరిస్థితి. ఇంతకంటే కక్ష మరొకటి ఉందా? అసలు ఒక రాజకీయ పార్టీ వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలకు ముందే చంద్రబాబు తన నిజస్వరూపాన్ని ప్రజలు చూపిస్తున్నాడు. అందరూ దీన్ని గమనించాలి' అన్నారు.

**ఆపాలని అడిగి ఆపై నాటకాలు**

వలంటీర్ల ద్వారా ఇంటివద్ద పింఛన్ల పంపిణీని వ్యతిరేకిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం గమనార్హం. మరోవైపు టీడీపీ నాయకులు 'ఛలో సచివాలయం' పేరుతో మీడియా ముందు హడావుడి చేస్తూ రాజకీయ డ్రామాను రక్తి కట్టిస్తున్నారు అని రమణి కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో 57వ వార్డు కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీనివాస్, 90వ వార్డు ఇంచార్జి చుక్క ప్రసాద్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ద్వారా ఆత్మస్థైర్యం పెంచాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అధ్యాపకులు విద్యార్థుల వ్యవహార శైలి నాసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి వారిలో అత్మస్థైర్యాన్ని పెంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని పలు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో ర్యాగింగ్ వివిధ రూపాల్లో జరిగే వేధింపులు నివారణ పై ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినులతో ఆయా విద్యాసంస్థలు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి, ర్యాగింగ్, వివిధ రూపాల్లో జరిగే వేధింపులు తదితర సమస్యలను తెలిపేందుకు యాజమాన్యాలు తగు చర్యలు తీసుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. వివిధ విద్యా యాజమాన్యాలతో సంస్థల యాజమాన్యం మరియు బోధన సిబ్బంది కూడా విద్యార్థి, విద్యార్థినుల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల విద్యార్థులకు ఒత్తిడి మరియు ఇతర భయాలు పోయి వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థినుల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో ఆలకించి సురక్షితమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి, శారీరక, మానసిక నష్టాలు గురించి, సంబంధిత చట్టాలు, శిక్షలు గూర్చి అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, టెర్రస్ పైకి, వాటర్ ట్యాంకుల వద్దకు విద్యార్థులు, యాజమాన్య లేదా కళాశాల ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా ఎవరు వెళ్లకుండా రక్షణ చర్యల్లో భాగంగా తాళాలు వేసి ఉంచాలన్నారు.

తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు కళాశాల యాజమాన్యాలు విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు భరోసా కల్పించాలన్నారు. విద్యాసంస్థలలో ఏర్పాటు కాబడిన ర్యాగింగ్ నిరోధక కమిటీలు మరియు మాదక ద్రవ్య నిరోధక కమిటీలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీలో విద్యార్థులు, అధ్యాపకులు స్థానిక పోలీస్ ఉండాలన్నారు. బాధితులకు ప్రత్యేక నిపుణుల ద్వారా తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ సూచించారు. అధ్యాపకులు, విద్యార్థులను దత్తత తీసుకొని వారి వ్యవహార శైలి, మానసిక పరిస్థితిని తెలుసుకొని కౌన్సిలింగ్ చేయాలన్నారు. యాంటీ ర్యాగింగ్ పై క్రమం తప్పకుండా వర్క్ షాపులు మరియు సెమినార్లు నిర్వహించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై ఫిర్యాదు చేసే విధంగా బహిరంగ ప్రదేశంలో ర్యాగింగ్ నిరోధానికి యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 112 ఫిర్యాదు చేసే విధంగా బోర్డులను ప్రదర్శించాలన్నారు.

అనకాపల్లి జిల్లా పోలీస్ మొబైల్ ప్రచార వాహనం ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పొక్సో, మహిళలపై జరిగే నేరాల చట్టాలు మరియు సైబర్ క్రైమ్స్ మొదలగు విషయాల గూర్చి జిల్లా పోలీసులు అవగాహన కల్పిస్తున్నందున విద్యాసంస్థలు ఈ సేవలను మరింత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, వివిధ కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు పూర్వ వైభవం తెస్తా




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో జరిగే గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు పూర్వవైభవం తీసుకువస్తానని మాజీ మంత్రి జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. శతకంపట్టు జంక్షన్లో గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ వైసీపీ నాయకులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి అశ్లీలత, అసభ్యము లేకపోయినా 11 గంటలకు ఉత్సవాన్ని ఆపించి వేయడం పట్ల కుంచా వారి వీధి, వేల్పుల వీధి, గవరపాలెం ఉత్సవ కమిటీలు పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. గవరపాలెం ఉత్సవాన్ని మూడు దశాబ్దాలుగా సంతోష్ కుటుంబం ఘనంగా జరపరంపట్ల హర్షం వ్యక్తం చేశారు. వేల్పుల వీధి, కుంచా వారి వీధి, గవరపాలెం ఉత్సవాలు ఇకపై ఘనంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. దానిపై మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. సంతోష్ అప్పారావు నాయుడుకు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఈ ప్రాంతంలో బెట్టింగ్ ఎక్కువగా జరుగుతుందని వాటి కట్టడికి చర్యలు తీసుకుంటానని అన్నారు. గంజాయి డ్రగ్స్ వంటివి యువతను కుదేలు చేస్తున్నయని, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ సంతోష్ సొంతగూటికి రావడం ఆనందంగా ఉందన్నారు. బొడ్డెడ జోగి నాయుడు, మల్ల సురేంద్ర, మంగా ఈశ్వర్, ఉగ్గిన రమణమూర్తి, పి వి రమణ, బుద్ధ భూలోక నాయుడు, బుద్ధ రాజేష్, గొంతిన శ్రీను, పెద్ద ఎత్తున నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయాన్ని ఎప్పటి కప్పుడు తెలియజేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీలు, అభ్యర్థులు తమ ఖర్చును ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి చెప్పారు. కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 77 ప్రకారం పార్లమెంటు స్థానానికి పోటీచేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ.40 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయవలసి వుంటుందన్నారు. నామినేషన్ తేదీ నుండి ఫలితాలు వెల్లడించే రోజు వరకు అయిన ఖర్చు మొత్తాన్ని ప్రత్యేక అక్కౌంట్ నిర్వహించి రిటర్నింగ్ అధికారి లేదా వ్యయ పరిశీలకులకు రోజువారీ నివేదిక అందించాలన్నారు. లేనట్లయితే సెక్షన్ 10 (ఎ) ప్రకారం వారి అభ్యర్థిత్వము కోల్పోవలసి వస్తుందన్నారు. అదే విధంగా అభ్యర్థుల ఖర్చు వివరాలు, స్టార్ క్యాంపైనర్ ఖర్చు వివరాలు తెలపాలన్నారు. సెక్షన్ 78 ప్రకారం ఫలితాలు వచ్చిన 30 రోజల లోగా ఖర్చు జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఖర్చును వాటికి సంబంధించిన రిజిష్టర్లలో తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. ధనరూపంలో రూ. పదివేల కన్నా ఎక్కువ చేయరాదని, అంతకు మించితే చెక్కు ద్వారా చెల్లించాలన్నారు. మద్యం, ధనం లేదా ఓటర్లను ప్రలోభపెట్టే ఏవిధమైన వస్తువుల పంపిణీ చట్ట వ్యతిరేకమన్నారు. అనుమతి కొరకు ప్రత్యేకంగా సువిధ యాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థి పార్టీ లేదా సొంతంగా గాని తాను సేకరించిన మొత్తము లేదా విరాళం వివరాలను జమగా చూపించాలన్నారు. వాహనాలు, సమావేశాలు, సభలు నిర్వహణ, అన్ని విధాల ప్రకటనలు, కమిషన్ నిర్ణయించిన రేట్లను అనుసరించే లెక్కించబడతాయన్నారు. అభ్యర్థిపై పత్రికలలో వచ్చిన ప్రకటనలతో పాటు, ఎం సి ఎం సి కమిటీ గుర్తించిన "పెయిడ్ న్యూస్" వార్తలను కూడా వ్యయంగానే పరిగణించడం జరుగుతుందన్నారు. అనంతరం వ్యయ పరిశీలన అధికారి సహకార శాఖ అక్కౌంట్స్ అధికారి గోవిందరాజులు ఎన్నికల ఖర్చు, రిజిష్టర్ల నిర్వహణ మొదలైన విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎన్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హెూమ్ ఓటింగ్ ల గూర్చి వివరించారు. సర్వీసు ఓటర్లు, ప్రత్యేక ఓటర్లు, ఎలక్షన్ విధులలో వున్న వారు మొదలైన వారందరికీ వివిధ రకాలుగా పోస్టల్ బ్యాలట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా 85 సం॥ల వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్ధన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయించుకుంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఎలీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, పశుసంవర్ధక శాఖ ఎడి ప్రసాదరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, వివిధ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు ( టిడిపి) డి.సంతోష్ (కాంగ్రేస్), అల్లురాజు (సిపియం), జి.చిన్నారావు (బిఎస్ పి), పి.నాగేశ్వరరావు (బిజెపి), కె.హర నాధబాబు (ఆమ్‌ఆద్మీ) తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9నుంచి దుర్గగుడి వసంత నవరాత్రోత్సవాలు



ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈ నెల 9 నుంచి 18 వరకు, వసంత నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో రామారావు తెలిపారు. ఈ నెల 9న స్నపనాభిషేకం అనంతరం దుర్గమ్మ దర్శనానికి ఉదయం 8 గంటల నుంచి భక్తులను అనుమతిస్తారన్నారు. ఉదయం 8.15 గంటలకు లక్ష్మీగణపతి మందిరం వద్ద వసంత నవరాత్రోత్సవాలు కలశస్థాపన, అనంతరం దుర్గమ్మకు పుష్పార్చన ప్రారంభిస్తారన్నారు.

# వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి జరుగుతుంది: వైవి సుబ్బారెడ్డి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్వర్యంలో విశాఖ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సుంకరి గిరి సమైక్యతలో యంపిపి వైస్ యంపిపి తోడ్పాటుతో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ ముఖ్య అతిథులుగా పద్మనాభం మండలం రెడ్డిపల్లిలో మండల కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు.

సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథులకి అవంతి పిలుపుతో సుంకరి గిరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో, సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో పూల వర్షంతో ఇసుకవేస్తే రాలనంత జనంతో ఘనమైన సాదర స్వాగతం పలికారు.

పద్మనాభం మండలం నేరళ్ళవలస ఉప సర్పంచ్ పాసి లక్ష్మణ రావు ఆధ్వర్యంలో టిడిపి నుంచి 50 మంది అలాగే శిర కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జనసేనలో 55 మంది రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి భీమిలిలో అవంతి శ్రీనివాసరావు పాలన మెచ్చి వైవి సుబ్బారెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భీమిలి లో నిత్యం మీ మధ్య తిరిగాడి మీ కళ్ళ ముందు కనిపించి మీ బాగోగులు చూసుకునే అవంతి లాంటి మంచి నాయకుడుని మీరంతా బాధ్యతతో గెలిపించాలని అభ్యర్థించారు.

కార్యక్రమం ఉద్దేశించి అద్యుక్షులు అవంతి మాట్లాడుతూ గత 5ఏళ్ళు ఏ నియోజకవర్గంలో అయితే పోటీ చేసి గెలిచి అదే నియోజకవర్గంలో మళ్ళీ ఫాటో చెసే దైర్యం నాకుంది. అందుకు గల కారణం రాజకీయ పాలనలో నాది ఒకటే సిద్ధాంతం నమ్మి గెలిపించిన ప్రజలకు మంచి సేవలు అందించడం. ప్రజలు కూడా అలాంటి వారిని ప్రజలు నమ్ముతారు అక్కన చేర్చుకుంటారు నేను ఇదే భీమిలిలో గత 5ఏళ్ళు లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, మునపటి కంటే భీమిలిలో అభివృద్ధి పథంలో నడపడం జరిగింది అని, నిరంతరం ప్రజలు మద్యకు వెళ్ళి వారితో మమేకం అయ్యాను కనుకే ఈరోజు దైర్యంగా ప్రజలను ఓటు అడగలుగుతున్నాను. మాటలతో కోటలు కట్టడం నాకు రాదు చేతలతో పనులు చేసి చూపడేమే తెలిసిన పాలన కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి యంయల్ఏగా నన్ను యంపిగా బొత్స ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని ప్రజలను అభ్యర్థించారు.

అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత టీడిపి ప్రభుత్వం ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి గెలిచాక ప్రజలను విస్మరించి పదవులు అధికారం అనుభవించి పాలనను అటకెక్కించారని, వారి పాలనలో వారి కార్యకర్తలు కు టిడిపి పార్టీ వారికే పథకాలు అమలు చేసేడి పరిస్థితి ఉండేదని, వైసిపి ప్రభుత్వం వచ్చాక జగన్ మోహన్ రెడ్డి పాలనలో వినూత్న రీతిలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ప్రతీ పథకం నేరుగా ప్రజలకే అందించాలని వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి గడప గడపకు వెళ్ళి ప్రజలకు సేవలు నేరుగా పైసా లంచం లేకుండా అందించడం చేసారని,రాష్ట్రంలో పథకం అందని ఇళ్ళు లేదని, కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు ఆపకుండా అందించిన గొప్ప నాయకుడు జగనన్న చంద్ర బాబు ఆఖరకి వృద్ధులుపై కక్ష కట్టి వాలంటీర్లు పెన్షన్‌లు అందనీయకుండా ఎలక్షన్ కమిషన్ వారితో కెసు వేయించి అది కూడా ఆపివేయడం జరిగింది అలాంటి బాబు వస్తే ఈ వాలంటీర్ వ్యవస్థతో పాటు ప్రతీ పేదవాడికి అన్నం పెట్టే సంక్షేమ పథకాలు తీసి వేసేస్తాడని కనుక మే 13 న మీరు ఫ్యాన్ గుర్తు పై ఓటేసి భీమిలి లో మీ అందరి మధ్య తిరుగుతూ మీ కళ్ళ ముందు కనిపించే అవంతి శ్రీనివాసరావుకు - యంపి అభ్యర్థిగా బొత్స ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని మాట్లాడారు.

అనంతరం యంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాద్యం అనేలా ఈ 5ఏళ్ళు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పాలన అందించారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న పాలన లక్ష్యం అని, ఆయన పాలనలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి మునపటి కంటే ఎక్కువగా జరిగింది అని, టిడిపి ప్రభుత్వం గతంలో పథకాలు ఎలా ఎగొట్టాలా అని ఆలోచిస్తే జగనన్న మాత్రం పథకం అందకుండా ఒక్కరు కూడా ఉండకూడదని గడప గడపను తట్టి అందించడం చేసారని, ఇదే భీమిలిలో గతంలో అధికారంలో ఉన్న గంటా శ్రీనివాసరావు ఏనాడు భీమిలిని పట్టించుకునే దాఖలాలు లేవని, ప్రజలు అసలు ఉన్నారా లేరా అనే భావనే లేదని అలాంటి నాయకుడు మళ్ళీ భీమిలికి వచ్చి ఏమి చేస్తారు ఆయన వలన టిడిపి నాయకులు కార్యకర్తలు బాగుపడతారు ప్రజలు నాశనం అవుతారు అలాంటి నాయకుడు కాకుండా నిరంతరం ప్రజలు మద్యకు వెళ్ళి వారి బాగోగులు చూసే అవంతి శ్రీనివాసరావు గలాంటి వారిని భీమిలి యంయల్ఏగా గెలిపించేందుకు అందరూ కష్టపడి పని చేయాలని,పార్టీ గెలిచి అధికారంలోకి వేస్తేనే మనకందరకి గ్రామాల్లోనే కాకుండా విలువ ఉంటుంది కనుక నాయకులు కార్యకర్తలు మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నా అన్నీ పక్కన పెట్టి అంతా ఒక తాటిపై ఉండి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు శ్రావణ్ కుమార్ పద్మనాభం మండలం వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన పద్మనాభం టిడిపి నాయకులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి టిడిపి అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఖరారు చేయటంతో పద్మనాభం మండల మండల టిడిపి నాయకులు గంట శ్రీనివాసరావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 2014 ఎలక్షన్లో భీమిలి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు పద్మనాభము నుండి తెలుగుదేశంనకు వచ్చిన అప్పటి మెజార్టీ కంటే ఈ ఎన్నికలలో పద్మనాభం మండలం నుండి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావుకు తెలిపారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావుకు అనంత పద్మనాభస్వామి దేవస్థానం చిత్రపటమును పద్మనాభం ఎంపీటీసీ లక్ష్మీనాయుడు బహుకరించారు. గంటా శ్రీనివాసరావును కలిసిన వారిలో పద్మనాభం మాజీ జెడ్పిటిసి, పద్మనాభం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు, చిన్నాపురం సర్పంచ్ ఈగల శ్రీరామ్మూర్తి, పద్మనాభ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాల సత్యనారాయణ, మద్ది గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లి గణేష్ ఉన్నారు.

## 7న కృత్రిమ అవయవాల ఉచిత పంపిణి శిబిరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ ఏడవ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు ఒక రోజు ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు రాజస్థాన్ ఉదయపూర్‌కి చెందిన నారాయణ సేవా సంస్థాన్ ప్రతినిధులు ప్రకటించారు. నగరంలోని 'మీడియా కేంద్ర'లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు పోస్టర్ను ఆవిష్కరించారు. పోర్ట్ కళావాణి ఆడిటోరియం విశ్వనాథ్ కన్వెన్షన్స్‌లో దీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక మీడియా సెంటర్ చైర్మన్ సన్‌మూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నారాయణ సేవా సంస్థాన్ చేపడుతున్న కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఈ విషయంపై అవగాహన కల్పించే విధంగా స్థానిక స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వాములై అత్యధిక సంఖ్యలో శిబిరానికి హాజరయ్యే విధంగా తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఇందులో నారాయణ సేవా సంస్థాన్ అధికార ప్రతినిధులు కౌశల్ పాలివాల్, హేమంత్ మెగ్వాల్, జగదీష్ మెగ్వాల్ పాల్గొని 7వ తేదీ శిబిరంలో కొలతలు స్వీకరించి, మూడు నెలల్లో వారికి అవసరమైన కృత్రిమ చేతులు, కాళ్లు తయారుచేసి ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొనాలను కునేవారు ఆధార్ కార్డు, వారి వికలాంగత్వానికి సంబంధించిన సర్టిఫికెట్ నకళ్ళను, రెండు ఫుల్ సైజు ఫోటోగ్రాఫ్‌లను తమ వెంట తీసుకురావాల్సి ఉంటుందని, మధ్యాహ్నం భోజనం కూడా వారికి ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం ఫోన్ నెంబర్ 8306004824 ను సంప్రదించాలని కోరారు.

## పోలిపల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి చేయూత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో వెలసిన పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం విశ్వభారత్, విశ్వభవిష్యత్ మీడియా సంస్థల ఛైర్మన్ బలివాడ రమేష్, మేనేజింగ్ డైరెక్టర్ భీమరశెట్టి కిషోర్ సోమవారం రూ.3లక్షల చెక్‌ను గ్రామ సర్పంచ్ కర్రోతు వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బలివాడ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమన్నారు. దేవాలయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయం చేయడం ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన విశ్వభారత్, విశ్వభవిష్యత్ మీడియా సంస్థల ఛైర్మన్ బలివాడ రమేష్, ఎండీ భీమరశెట్టి వాసుదేవ్‌లను గ్రామ సర్పంచ్ వెంకటరమణ అభినందించారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపిస్తా





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం, ఊడేరు పంచాయతీ అల్లిఖానుడు పాలెం, ఒమ్మివాడిపాలెం గ్రామలలో ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తమను బూడి ముత్యాల నాయుడు గారిని ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భారత్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమనీ అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజకవర్గంలో యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు పలకా రవి, గొల్లవిల్లి శ్రీనివాసరావు,అనకాపల్లి మండల అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, కలగ గున్నయ్య నాయుడు, సర్పంచ్ సిరిగిరి శెట్టి కృష్ణమోహన్, సకల సంతోష్, సకల అప్పారావు, గొల్లవిల్లి శ్రీనివాస్, పలక రవి, మజ్జి వెంకట అప్పారావు, చోప్ప హనుమంతు, పిల్లా రమేష్ ఈ. ఈశ్వరరావు, సిరిగిరి శెట్టి గోవిందు, ఈల్లప్ప అప్పారావు, బొబ్బది శ్రీను, పల్లా తాతారావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 81వ వార్డులో కార్పొరేటర్ పీలా సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో పీలా సోమేశ్ నాయుడు వీధి, దాసరిగడ్డ రోడ్డు, సత్తమ్మ తల్లి గుడి రోడ్డు, గౌరీ సంఘం రోడ్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌కు, వారి సతీమణి నివేదితకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరింత అభివృద్ధి చేశారన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా తను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, పీలా శ్యామ్ గణేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడా శివ, భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, గౌరీ పిఎస్ చైర్మన్ వీళ్లూరి శివ సూరి, వీళ్లూరి ప్రసాద్, బుద్ధ జగన్, దాడి నారాయణ రావు, భీశెట్టి వర, కాండ్రేగుల సాంబ, సూరిశెట్టి శివాజి, కాండ్రేగుల శ్రీను, విళ్లూరి సంతోష్, మంత్రి మురళీకృష్ణ, కాండ్రేగుల రాము, బొడ్డెడా మోహన్, పెతకంశెట్టి గోపి, దాడి గోపి, వేగి తిన్నాథ్, కర్రి ఉమా, కాండ్రేగుల తులసిరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న అనకాపల్లిలో పవన్ వారాహి యాత్రను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల ఐదున అనకాపల్లిలో జరుగునున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ అనకాపల్లి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం ఉదయం రింగురోడ్డులోనున్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లిలో మొదటిసారిగా ఎన్నికల ప్రచార యాత్రను పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర జరుగుతుందని, సాయంత్రం 4 గంటలకు సుంకరమెట్ట జంక్షన్ నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రింగురోడ్డు జంక్షన్, చిన నాలుగురోడ్ల జంక్షన్ మీదుగా నెహ్రూచౌక్ జంక్షన్ వరకు యాత్ర కొనసాగుతుందని, అనంతరం అక్కడ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారనీ తెలిపారు. ఎన్నికల విజయభేరి అనకాపల్లి నుండే ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ దృష్టికి సుగర్ ఫ్యాక్టరీ సమస్యతో పాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అలాగే స్థానికులు కొన్ని సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని కూడా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని రామకృష్ణ తెలిపారు. చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి 3లక్షల 60వేల మందికి ఉద్యోగాలు ఇస్తే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ యొక్క పరిశ్రమలు మూసివేసి యువతను రోడ్డుపై పడేశారన్నారు. 5న జరిగే పవన్కళ్యాణ్ యాత్రకు కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలతోపాటు

మహిళలు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, బాలకృష్ణ, ప్రభాష్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం, యువత భవిష్యత్ కోసం సీఎం పదవి త్యాగంచేసి 5న అనకాపల్లి వస్తున్న పవన్ కళ్యాణ్ యాత్రలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణల విజయాన్ని అభ్యర్థిస్తూ బీజేపీ కేంద్ర నాయకులు కూడా అనకాపల్లి త్వరలో రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు డాక్టర్ కేకేవీపీ నారాయణరావు, రాష్ట్ర దళిత సేన, మాల మహానాడు అధ్యక్షులు పి. పెంటారావు, జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి చిన్న, గెంజి సత్యారావు, శ్రీరామదాసు గోవిందరావు, దూలం గోపి, తాడి రామకృష్ణ, టీడీపీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, మళ్ల సురేంద్ర, సబ్బవరపు గణేష్, పాల్గొన్నారు.

# వ్యక్తిగతంగా పించన్లు పంపిణీ మేలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి జిల్లాలో బ్యాంకులు తక్కువగా ఆవాసాలు ఎక్కువగా ఉన్నందున ఫించన్లను వ్యక్తిగతంగా పంపిణీ చేయిస్తేనే మంచిదని, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తన అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి తెలిపారు. వేసవిలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా, పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర సిఎస్. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా త్రాగునీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి చెరువులను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. నీటి నిల్వలననుసరించి వేసవి మొత్తం త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. రాష్ట్రంలో రానున్న రోజులలో వేడి గాలులు అత్యధికంగా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, అందుకు తగిన విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నీటి సంరక్షణ పనులు, మంచినీటి చెరువుల డీసిల్టింగ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సామజిక పెన్షన్ పంపిణీపై వివిధ జిల్లాల కలెక్టర్ల అభిప్రాయాలను సి ఎస్ అడిగి తెలుసుకున్న సందర్భంలో కలెక్టర్ విజయ సునీత తన అభిప్రాయాన్ని పై విధంగా తెలియజేసారు. అన్ని జిల్లాల అభిప్రాయాలు తెలుసుకున్న సిఎస్ ఈ రోజే రాష్ట్ర ప్రభుత్వం తగు మార్గదర్శకాలు జారీ చేస్తుందని, వాటిలో తమ జిల్లాలలో అనుకూలమైన విధానాన్ని పాటించాలని సూచించారు.

జిల్లాలో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ విజయ సునీత వివరిస్తూ ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తెలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించి తగు సూచలు జారీ చేసామని తెలిపారు. శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్ట ప్రాంతాలలో బోర్ వెల్స్ పరిశీలించి, మరమ్మతులు అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి. మురళి, ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ లీల క్రిష్ణ, డిఇఇ ప్రకాష్, డిపిఓ కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లకు వేసవి సెలవులు



స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11 వరకు స్కూళ్లకు సెలవులు ఉంటాయని, జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం అవుతాయని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ నెల 23న స్కూళ్లకు చివరి పనిదినంగా పేర్కొంది.

## మన్యం జిల్లాలో బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు అపూర్వ స్వాగతం



**పాడేరు/అరకు, (విశాఖ సమాచారమ్):** టీడీపీ జనసేన ఉమ్మడి పార్లమెంట్ అరకు బీజేపీ ఎంపీ కొత్తపల్లి గీతకు సోమవారం మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికిన మన్యం జిల్లా సీతంపేట మండలం లచయ్యపేట జక్షన్ నుండి పార్వతీపురం వరకు అడుగడుగునా స్వాగతం లభించింది, వందలాది బైకులుతో భారీ ర్యాలీ నిర్వహించారు, ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థిగా కొత్తపల్లి గీత పార్వతీపురం నుండి ప్రచారం ప్రారంబించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు. సైకో పోవాలి, వైసీపీ అరాచక పాలనకు అడ్డుకట్ట వేయాలని నినాదాలు చేశారు. కేంద్రం మోడీ సర్కార్, రాష్ట్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కారు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోంది అని కేంద్ర ప్రభుత్వం నిధులు సైతం వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించి ప్రజల పై అప్పులు భారం మోపింది అని గ్రామ పంచాయతీ నిధులు సైతం వైకాపా ప్రభుత్వం నవరత్నాలకు వాడుకొని ప్రజలు పై పన్నులు భారం వేసి అభివృద్ధి లేకుండా 20 ఏళ్ళు రాష్ట్రాన్ని వెనక్కి నెట్టింది అని వైసీపీని ఆమె దుయ్యబట్టారు. టీడీపీ, జనసేన, బీజేపీ త్రివేణి సంగమంలా ఆదరించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు,

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బందికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సోమవారం వర్చ్యువల్ విధానంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనుసరించాల్సిన విధానాలు, అవలంబించాల్సిన పద్ధతులపై దిశానిర్దేశం చేశారు. అదే జిల్లాలో నివాసం ఉంటూ అక్కడే పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లాల్లో నివాసం ఉంటూ ఇక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగంలో అవలంబించాల్సిన విధానాలపై, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ మేరకు వివిధ జిల్లాల కలెక్టర్లు వారి సలహాలు, సూచనలు అందజేశారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. విజయ సునీత, సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్, వివిధ ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన అధ్యక్షుడు జెవిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల యలమంచిలి గ్రామీణ మండల తూర్పుకాపు సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా ఎన్నికైన పద్మనాభ రాజుపేట గ్రామానికి చెందిన జెర్రిపోతుల వెంకటరావు (జెవిఆర్)కు పలువురు శభాకాంక్షలు తెలియజేస్తున్నారు. టీడీపీ ఎలమంచిలి మండల సీనియర్ నేత అన్నం వెంకటరావు (ఎవిఆర్) పీఎన్ఆర్ పేట జెవిఆర్‌ను అతని స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అంతక ముందు ఎంపీపీ బోదెపు గోవింద్‌తో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, తూర్పుకాపు సంక్షేమ సంఘం నాయకులు జెవిఆర్‌కు శభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొప్పిన గణేష్, నక్కన అయ్యప్పస్వామి పాల్గొన్నారు.

## హుకుంపేట మండలం యూ తాడిపుట్ లో బీజేపీ అభ్యర్థి రాజారావు ప్రచారం



పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలంటే బీజేపీ ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ అరకువేలి అభ్యర్థి పాంగి రాజారావు పిలుపునిచ్చారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ హుకుంపేట మండలం తాడి పుట్టు పంచాయతి యూ బొడ్డ పుట్టు గ్రామంలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పాంగి రాజారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మతం శాంతికుమారితో కలసి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బొడ్డా పుట్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికి రాజారావును ఆశీర్వదించారు. అనంతరం హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల ఎన్ డి ఎ కూటమి నాయకులను రాజారావు కలిశారు.

## మే ఒకటి నుండి వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాకలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో 50 ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు మే ఒకటవ తేది నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనునట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామీణ, మేజర్ పంచాయతీల, మండల, జిల్లా కేంద్రాలలో పలు క్రీడాంశాలతో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ శిబిరాలు ఆయా ప్రాంతాలకు చెందిన క్రీడా సంఘాలు, స్వచ్ఛందసంస్థలు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్లు, అంతర్జాతీయ, జాతీయ క్రీడాకారులు మరియు సీనియర్ క్రీడాకారుల నుండి జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని తెలిపారు. క్రీడా శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి కలిగినవారు ఈ నెల ఐదవ తేదీలోగా పాడేరులో ఉన్న జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ కార్యాలయమునకు దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరారు. క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొనేందుకు 8 నుంచి 14 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరముల కొరకు 9000274225 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ యొక్క దరఖాస్తులను క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కార్యాలయానికి అందజేయవలసినదిగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వివరించారు.

## ప్రతీ ఓటర్ రుణం తీర్చుకుంటా : వాసుపల్లి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇక్కడి మట్టిలో పెరిగిన తనకి మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడానికి నా దక్షిణ ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. 39 వ వార్డులో రెండవ రోజు గడపగడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ నీ పలకరిస్తూ ఉత్సాహంగా సాగారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు. చిన్నారులు సైతం చేతులెత్తి మొక్కుతూ వాసుపల్లి గణేష్ కుమార్‌కు జై కొట్టారు. 39వ వార్డు చేపల మార్కెట్లో తోటి వాడబలిజ కులానికి చెందిన మత్స్యకారులు ఉత్సాహం చూసి గణేష్ కుమార్ స్టెప్పులు వేసి వారిని ఆప్యాయంగా కౌగిలించుకుంటూ మళ్లీ ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యకర్తలతో కలిసి స్టెప్పులు వేసి మాస్ లీడర్‌గా ఉర్రూతలూగించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కార్పొరేటర్‌లు, స్థానిక నేతలు, మా వైసీపీ శ్రేణుల కుటుంబమంతా కొండంత అండగా నిలబడ్డారన్నారు. ముఖ్యంగా ఇక్కడి స్థానికంగా ప్రజా ఆదరణ పొందిన ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడున్ని తమ నియోజకవర్గానికి పరిశీలుకలుగా పంపించి రెట్టింపు ఉత్సాహం అందించిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ముఖ్యంగా 39వ వార్డులో ముస్లింలు మత్స్యకారులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎంతో ఆదరణ లభించిందన్నారు. దక్షిణంలో ఖచ్చితంగా వైసిపి జెండా ఎగరవేస్తామని, బొత్స ఝాన్సీని కూడా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలుపగా ప్రజలు నిండు మనసుతో ఆశీర్వచనాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు మండల అధ్యక్షులురాలు, శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, సబీరా బేగం, సనపల రవీంద్ర, సలీం, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ దెబ్బకు గురి కాకుండా తగు చర్యలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కే.ఎస్ జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచనలతో జిల్లాలోని ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగు చర్యలు తీసుకున్నట్లు జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ జమాల్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పి హెచ్ సి లలో, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో అందుబాటులో ఉంచామన్నారు. బస్టాండ్లలో, ప్రధాన కూడల్లలో, సంతలలో సంత రోజులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సంబంధిత మెడికల్ ఆఫీసర్ అలాగే ఏఎన్ఎం ప్రజలకు అందించాలన్నారు. పసిపిల్లలు, వృద్ధులను ఆరోగ్య సిబ్బంది సందర్శించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. 108, 104 వాహనాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని, వడదెబ్బ సోకిన వారిని వెంటనే 108 లో ఆస్పత్రికి చేర వేయాలని ఆదేశించారు. వేసవిలో సురక్షితమైన నీటిని తాగాలని, ఐస్‌తో కూడిన చల్లని పానీయాలు త్రాగకూడదన్నారు. దీని వలన గొంతు నొప్పి, జ్వరం వచ్చే ప్రమాదం ఉందన్నారు.

ఎక్కువసేపు ఎండలో పనిచేసినా, నిలబడినా, శరీరమంతా చెమటలు పట్టడం, కళ్ళు తిరిగి కింద పడిపోవుట, శరీరం అంతా నల్లగా మారుతుందని, అటువంటి లక్షణాలను హీట్స్ సింకోపీ లక్షణాలుగా పరిగణించి వెంటనే రోగిని చల్లని ప్రదేశానికి తరలించాలని, స్పృహ వచ్చి కోలుకున్న తర్వాత ఓఆర్ఎస్ ద్రవాన్ని త్రాగించాలని, రోగిని సమాంతరంగా పడుకోబెట్టాలని సూచించారు. అతి తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కార్మికులు, కర్షకులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విశ్రాంతి తీసుకోవాలి ఎండలో పని చేయకుండా ఉండాలన్నారు.

**వడదెబ్బ లక్షణాలు:-** తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.

**ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి. నెత్తికి టోపి పెట్టుకోవాలి లేదా రూమాలు కట్టుకోవాలి.

టి, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిపిన నీటిని త్రాగవలేను. ఓరల్ రీ హైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును.

వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలి. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం అంతా తుడవవలెను, శరీర ఉష్ణోగ్రత 101ఎఫ్-డిగ్రీస్ కంటే లోపునకు వచ్చే వరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. మరియు ఫ్యాను క్రింద ఉంచాలి. వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.

మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసము గాని, కొబ్బరినీరు లేదా చల్లని నీరు త్రాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న వైద్యుణ్ణి సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని తెలియజేశారు.

## అరకు పార్లమెంటు బీజేపీ ఎన్నికల కో ఆర్డినేటర్ రవికుమార్ పెనుమాక



పాడేరు, (విశాఖ సమాచారమ్): అరకు పార్లమెంటు ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాకను నియమించారు. ఈ సందర్భంగా రవికుమార్ ఆంధ్ర రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరికి మరియు రాష్ట్ర మైనార్టీ మోర్చా బిజెపి అధ్యక్షులు షేక్ బాజీకి ప్రత్యేక ధన్యవాదాలు. తనను అరకు పార్లమెంట్ మరియు ఏడు నియోజకవర్గాల అసెంబ్లీ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా నియమించి నందుకు మరీ మరీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఉమ్మడి అభ్యర్థులు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ ఏడు నియోజకవర్గ అభ్యర్థులను మరియు అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తాను అని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు పార్లమెంట్ ఏడు అసెంబ్లీలో ఉన్న మైనారిటీలను వారి వాడల్లో సమావేశం నిర్వహించి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అందిస్తున్న పథకాలను వివరించి క్రిస్టియన్, ముస్లిం, జైన్లను బీజేపీకి దగ్గర చేసేలా బీజేపీ మైనారిటీ మోర్చా కృషి చేస్తుందన్నారు. అరకు పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకు, అరకువేలి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి పాంగి రాజారావుకు, పాడేరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి టీడీపీ కిళ్లు వెంకట రమేష్ నాయుడుకు, మన్యం జిల్లాలో అసెంబ్లీ అభ్యర్థులకు భారీగా కమలం గుర్తుకు ఓటు వేసేలా మైనారిటీ మోర్చా కృషి చేస్తోంది అని రవికుమార్ పెనుమాక ఆనందం వ్యక్తం చేశారు.

## కొణతాల, సీఎం విజయాన్ని కోరుతూ ముమ్మర ప్రచారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లకు మద్దతు ఇవ్వాలని కోరుతూ స్థానిక కోట్ని వీధి నాయి బ్రాహ్మణ వీధిలో కరణం శ్రీనివాసరావు, కోట్ని రాంబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం విస్తృతంగా జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ గ్లాసు పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి పార్టీ తరఫున కమలం గుర్తులపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలపై పన్నుల భారం వేస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించాలని వాలంటీర్ల ద్వారా బెదిరింపులకు భయపడవద్దని ఎవరైనా మీకు అటువంటి బెదిరింపులు వస్తే మా దృష్టికి తీసుకురావాలని ఇంటి యజమానులకు రెండు పార్టీలు గుర్తులు ఉన్న కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలారి ప్రసాదు, మడగల శ్రీనివాసరావు, కోట్ని కొండలరావు, డొంక దుర్గ నాయుడు, ఇల్లపు శ్రీనివాసరావు, సబ్బవరం సింహాచలం, మామిడి రాధాకృష్ణ, కింతాడ కృష్ణ, కింతాడ బాలు, మల్లవరపు దేవుళ్ళు, జనసేన వీర మహిళ స్వాతి, జెట్టి నూకరాజు, పలకా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో వైసీపీ గెలుపు బావుటా ఎగరవేయాలి : ఎమ్మెల్యే ధర్మశ్రీ




చోడవరం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఏర్పడిన నాటి నుండి ప్రతి ఇంటికి నౌకరీ లాగ సేవలందించిందనీ, మోసగాళ్ళు, మాయగాళ్ళు ప్రజల మధ్యలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ధర్మ శ్రీ తెలిపారు. చోడవరంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులతో పార్టీ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలలో పార్టీ నాయకులు అవలంబించవలసిన పనులపై సూచనలు చేశారు. జిల్లా ఎంపిగా ముత్యాలనాయుడు సరైన అభ్యర్థి అని ఆయనను గెలిపించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎంపి అభ్యర్థి ముత్యాలనాయుడు మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కూటమి అభ్యర్థులు అందరూ సీఎం రమేష్ అందించే సొమ్ముకు దాసోహం అయ్యారని, 56 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ గ్రామానికి అనుసంధానం చేసే అనేక రోడ్లను తేదేపా పార్టీ గుత్తేదారులు ఉద్దేశ పూర్వకంగానే పనులు నిలుపుదల చేయించి ప్రభుత్వానికి చెడ్డ పేరు కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని, ఆరోపించారు. నమ్మిన కార్యకర్తలకు ఎన్నడు చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా ధర్మశ్రీతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనకాపల్లి జిల్లా ప్రాంత ప్రజల స్వభావం, అర్థం చేసుకోలేని వ్యక్తి ఎంపీగా పోటీ చేయడం శోచనీయామని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నా పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరకునేది లేదు ఖబర్దార్ : అవంతి



భీమునిపట్నం మండలం, (విశాఖ సమాచారమ్): భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ వైయస్సార్ సిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడుపై వ్యాఖ్యలు చేశారు. రాక్షస ప్రభుత్వ తీరు, వాళ్ల అధికారంలో వచ్చేటట్టు ఎవరికి వాళు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పేద ప్రజలపై కక్ష సాధింపుగా ఏ సంక్షేమాలు అందకూడదని చూస్తున్నారన్నారు. ఎందుకంటే గతంలో ఆయనకి ఓటు వేయలేదు కాబట్టి.

గంటా శ్రీనివాసరావు పై ఘాటు విమర్శలు చేశారు. కిందటి సారి ఐదు సంవత్సరాలు పరిపాలనలో ఏం చేశారని ముత్తంశెట్టి శ్రీనివాస్ ప్రశ్నించారు.

**దోచుకోవడం దాచుకోవడం పంచుకోవడం తప్ప!**

వైసిపి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెదేపా నేత కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంతవరకు తన మంచితనమే గంటా చూశారని, ఇకపై తానేంటో చూపిస్తానంటూ హెచ్చరికలు చేశారు.

వైసిపి జెడ్పీటిసి సహా పెద్ద ఎత్తు కేడర్ పార్టీకి రాజీనామా చేయడం వెనుక గంటా బెదిరింపులు ఉన్నాయంటూ ఆరోపణలు చేశారు.

గతంలో ఎన్నికై భీమిలి నుంచి పారిపోయిన గంటా మళ్లీ ఇక్కడికి ఎందుకు వచ్చారో సమాధానం చెప్పగలరా అంటూ ప్రశ్నించారు.

## 'అల్లూరిది మా ఊరే' పుస్తకమును ఆవిష్కరించిన మాజీ మంత్రి ఆర్ ఎస్ డి పి అప్పల నరసింహ రాజు



పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రం మాజీ మంత్రివర్యులు ఆర్.ఎస్.డి.పి.అప్పల నరసింహ రాజు స్వగృహములో అల్లూరి సీతా రామ రాజు సినిమా "ఒక్కడే వీరుడు" నిర్మాత రాజసాగి సత్యనారాయణ రాజుచే ఇటీవల ప్రచురితమైన "అల్లూరి ది మావూరే" అనే పుస్తకాన్ని అప్పలనరసింహ రాజు చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కడే వీరుడు నిర్మాత సత్యనారాయణ రాజు, పద్మనాభం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ (శ్రీనివాస్ రావు) పాల్గొన్నారు.

## సంక్షేమ వారధిని ఆశీర్వదించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ వారధిగా ప్రజల హృదయాలు సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. ఈ మేరకు జీవీఎంసీ 55వ వార్డు పరిధిలో కంచరపాలెం జాషువానగర్‌లో 55వార్డు కార్పొరేటర్ కెవియన్ శశికళతో కలసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొంతసేపు స్థానిక ప్రజలతో ముచ్చటించిన ఆయన స్థానికుల సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మురికివాడలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. ఆయా ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. గడిచిన ఐదేళ్లపాటు నిత్యం ప్రజల్లోనే ఉన్నానని, రానున్న రోజుల్లో ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కె.కె.రాజు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో VKPCPIR చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకట్రావు, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు కె.పి రత్నాకర్, దుప్పులపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జామి దాసు, గంగ మహేష్, వై సిద్ధార్థ రాజు, జుంజూరు గోవిందు, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, ఎం.సునీల్, అంబటి శైలేష్, మధు, బోగవల్లి గోవింద్, యస్.వి.యం రెడ్డి, బి.శివ ప్రసాద్, సొండి సురేష్, వై.వి.యన్ రాజు, రత్నాకర్ రెడ్డి, కె.రాంబాబు, దివాకర్ రెడ్డి, మహాదాస్య గోపి, లక్ష్మి, కరుణ, సతీష్, బొట్ట రాజు, శ్రీకాంత్, భరత్, శ్రీను, రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వైసీపీనే గెలిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో వలస నేతలు మాత్రమే పోటీ చేస్తున్నారు అని వైసీపీ నేత అల్లు భానుమతి విచారం వ్యక్తం చేశారు. బీచ్ రోడ్ ఓషన్ వ్యూ లే అవుట్ కాలనీలో గల తన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో భానుమతి మాట్లాడారు.

'నాయకులు ఏమి చేస్తే ప్రజలు అదే నమ్ముతున్నారు. పార్టీలు టిక్కెట్లు ఇవ్వడంలో సామాజిక న్యాయం పాటించడంలో అన్యాయం చేస్తున్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బీసిలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆమె కోరారు.

ఎన్నికల్లో ప్రజలు స్థానికులకే ఓటు వేయాలి. అన్ని పార్టీలు టిక్కెట్లు ఎవరికీ ఇస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. నాయకులు ఎవరు సరైన నిర్ణయాలు తీసుకునే స్థితిలో వున్నారో ఆలోచించాలి.

టీడీపీ, బీజేపీ వంటి పార్టీలు ఎంపి, ఎమ్మెల్యే టిక్కెట్లు అగ్ర వర్ణాలకు మాత్రమే ఇస్తున్నారు. అనకాపల్లి, విశాఖ పట్నం జిల్లాల్లో స్థానికేతరులు పోటీ చేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం విజన్ గల నాయకులకే పట్టం కట్టాలి. విద్య, వైద్యం మెరుగు పరచాలి.

జగన్ పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందుబాటులో తేవడం అభినందనీయం. ఆస్పత్రులు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ సత్ఫలితాలు ఇస్తోంది. ప్రజల వద్దకే పాలన చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూటమి ఎన్ని కుట్రలు చేసినా న్యాయం గెలుస్తుంది. కడపకు చెందిన సి ఎం రమేష్ ఇక్కడ పోటీ చేయడం విచిత్రంగా వుంది. స్థానికేతరులకు టిక్కెట్లు ఇస్తున్నారు. వైసీపీ మాత్రమే సామాజిక న్యాయం చేస్తూ టిక్కెట్లు ఇచ్చింది. టీడీపీ టిక్కెట్లు అగ్ర వర్ణాలకు మాత్రమే ఇస్తున్నారు. విశాఖలో రాజధాని వస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది అన్నారు.

వైసీపీ జిల్లా కార్యదర్శి రఘు మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో పది మందికి ప్రధాన పార్టీలు స్థానికేతరులకు టిక్కెట్లు ఇస్తున్నారు. టీడీపీ ఎంపి మూర్తి హయాంలో అప్పటి ఎమ్మెల్యే భానుమతి ఇంటి బయట నిలబడిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు అని గుర్తు చేశారు.

## వృద్ధులకు,దివ్యాంగులకు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దే సచివాలయం ఉద్యోగుల ద్వారా పెన్షన్ అందివ్వాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వృద్ధులకు, దివ్యాంగులకు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు పై విధంగా కోరారు. పాడేరులో వారు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ పై వైసీపీ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసమే, దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది వాలంటీర్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఎద్దేచ్ఛగా ఉల్లంఘించి వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓట్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఈ నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మరోవైపు వృద్ధులకు ఇవ్వాల్సిన పెన్షన్ సొమ్మును వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు, బినామీలకు దోచిపెట్టి ఖజానా ఖాళీ చేస్తుందని, దీన్ని కప్పి పుచ్చుకునేందుకు తిరిగి ఎన్ డి ఏ బీజేపీ ఉమ్మడి మిత్ర పక్ష పార్టీలపై బురద చల్లుతోందని, సుమారు 1.65 లక్షల మంది సచివాలయం సిబ్బంది 60 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించటం పెద్ద కష్టం కాదని, కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం సచివాలయాల్లోని పెన్షన్లు పంపిణీకి ఆదేశాలు ఇచ్చిందని, వైసీపీ ప్రభుత్వం స్వార్థ రాజకీయం వల్ల మండుటెండల్లో వయోవృద్ధులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది కావున సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శి సేవలు వినియోగించుకుని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే యుద్ధ ప్రాతిపదికన పింఛన్లు అందించాలని కోరుతున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ ప్రచార కార్యదర్శి కుడుముల వెంకట రమణ, బీజే వై ఎమ్ జిల్లా ఉపాధ్యక్షుడు మత్స్య కొండ బాబు, బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రూ.90 నాణెంను విడుదల చేసిన ఆర్బీఐ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రూ.90 నాణెం తయారు చేసింది. జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆవిష్కరించిన రూ.90 నాణెం 99.99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. ఈ నాణెం బరువు 40 గ్రాములు.

స్వచ్ఛమైన వెండితో తయారు చేసిన ఈ 40 గ్రాముల నాణెం రూ. 90 ముఖ విలువతో ఆర్బీఐ చిహ్నంగా ఉంటుంది. లోగో కింద ఆర్బీఐ@90 అని రాసి ఉంది. అశోక స్తంభానికి నాలుగు సింహాల చిహ్నం ఉంది. దాని కింద దేవనాగరి లిపిలో సత్యమేవ జయతే అని రాసి ఉంది. ఈ రూ.90 నాణెం ఒక ప్రత్యేక రోజు జ్ఞాపకార్థం ముద్రించబడింది. ఇది ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండే అవకాశం లేదు.

# నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రానున్న సార్వత్రిక ఎన్నికలలో అధికారులు, సిబ్బంది ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ఆత్మస్థైర్యంతో, నిబద్ధతతో పోలింగ్ నిర్వహించాలన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రయినీల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టరు మాట్లాడుతూ ఎటువంటి జంకు, భయం లేకుండా ధైర్యంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ప్రిసైడింగ్ అధికారులకు విధులపై శతశాతం నమ్మకం, నిబద్ధత కలుగజేయాలన్నారు. చెక్‌లిస్ట్ తీసుకోవడం, తిరిగి అప్పగించడం, మాక్ వోటింగ్ జరపడంతో పాటు పోలింగ్ ప్రారంభానికి ముందు, ముగిసిన తరువాత ఏమేమి చేయాలో క్షుణ్ణంగా అవగాహన కలిగించాలన్నారు. ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రం తనిఖీ చేసి చూపించడం, పోలింగ్ ఏజెంట్ల బాధ్యతలు తెలియజేయడం పక్కాగా జరిగే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. తరచుగా చోటుచేసుకునే తప్పులు, అవి జరుగకుండా చేపట్టవలసిన జాగ్రత్తలను చెప్పాలన్నారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత ఎక్కువమంది వుంటే, ఏవిధంగా నియంత్రించవచ్చు, వికలాంగులు ముఖ్యంగా అంధుల వోటింగ్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. వివిధ రకాల ఓట్లను ఏవిధంగా నిర్వహించాలో విపులంగా చెప్పాలన్నారు. అనంతరం అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.చిన్నికృష్ణ అసెంబ్లీ స్థాయిలో పోలింగ్ శిక్షణ విధి విధానాలను గూర్చి మాస్టర్ ట్రైనీలకు వివరించారు.రు. ఈ శిక్షణా కార్యక్రమానికి 52 మంది మాస్టర్ ట్రైనీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల డి.ఎం. జయంతి, డిఎల్ డివో నాగమణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, తదితరులు హాజరయ్యారు.

## పింఛన్ల పంపిణీ పై పునరాలోచించాలి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** పింఛన్ల పంపిణీ పై ఎన్నికల కమిషన్ పునరాలోచించాలని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు. మంగళవారం ఆయన చోడవరం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. తొలినుంచి చంద్రబాబు వలంటీర్ వ్యవస్థ పై ఆక్రోశంతో ఉన్నారని ఆరోపించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, దివ్యాంగులు పలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై మరోసారి పునరాలోచించాలని కోరారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

## 15 మంది వలంటీర్ల రాజీనామా

**విజయనగరం:** జిల్లాలో ఇప్పటివరకు 15 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి నిర్మలాదేవి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ఏప్రిల్ 1 వరకు, జిల్లాలో వలంటీర్లకు సంబంధించి మొత్తం 29 ఫిర్యాదులు అందాయని, వీరిలో 14 మందిని ఇప్పటివరకు తొలగించగా, మిగిలిన 15 మంది రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా పరవాడ శ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి మారువారం పండగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు వర్రీ హరి, చీపురుపల్లి సన్యాసిరావు, గండి శ్రీనివాసరావు, మెడికల్ షాప్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం
మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా



లింగసముద్రం మండలం , మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత
శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ
( మండలదీక్ష )
2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు అర్ధ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21 , 22 తేదిలలో శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.
భక్తులెల్లరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పండరిభజన అగ్ని గుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.
గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును.
వివరములకు : వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము
99 08 97 36 99   99 48 74 28 65

నారాయణ్ సేవా సంస్థాన్
నర్ సేవా నారాయణ్ సేవ
యొక్క సంయుక్త ఆధ్వర్యంలో
డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు) మరియు క్యాలిపర్ కొలత శిబిరం
తేది : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు
స్థలం : విశ్వనాధ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)



క్యాంపింగ్ సేవలు :
- క్లబ్ ఫుట్ మరియు సరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్ కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు, సోదరీమణులు, అర్హులైతే, ఆపరేషన్ కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయావలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫొటోకాపీ మరియు 2 ఫొటోలు, వికలాంగలుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల
కైలాష్ 'మానవ్' వ్యవస్థాపకుడు & ఛైర్మన్ నారాయణ్ సేవా సంస్థాన్
ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షుడు నారాయణ్ సేవా సంస్థాన్
రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించంచ వలసిన నెంబర్స్ 040-24743188, 9573938038
www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999
ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676